18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 10 ఏప్రిల్ 2025 | పేజీలు 11

## తిరుపతిలో ఆర్పీఎఫ్ డ్రై కాంటీన్ ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రైల్వే రక్షణ దళ సిబ్బందికి మరింత సంక్షేమం, సౌకర్యం అందించాలనే ఉద్దేశంతో ఆర్పీఎఫ్ డ్రై కాంటీన్‌ను తిరుపతి ఆర్పీఎఫ్ బ్యారక్స్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని దక్షిణ మధ్య రైల్వే ప్రధాన భద్రతా కమిషనర్ అరోమా సింగ్ ఠాకూర్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గౌరవంగా అలంకరించిన అతిథుల్లో టి.మురళీకృష్ణ (డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్, ఆర్పీఎఫ్/గుంటకల్), కె.రాజగోపాల రెడ్డి (అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్, ఆర్పీఎఫ్/రేణిగుంట), హర్షిత ఉన్నారు. ఈ క్యాంటీన్ స్థాపనలో ఇన్‌స్పెక్టర్ కె.మధుసూదన్ అంకితభావం, కృషి అభినందనీయం. సిబ్బంది అవసరాలను గమనించి, ఈ అవసరమైన వసతిని అందుబాటులోకి



తీసుకురావడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమం దక్షిణ మధ్య రైల్వే ఆర్పీఎఫ్ సిబ్బంది మానసిక, శారీరక సంక్షేమం కోసం చేపట్టిన చర్యలకు ప్రాముఖ్యతనిచ్చే విధంగా నిలిచింది. మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా రక్షణ దళ సిబ్బందికి అవసరమైన సదుపాయాలను కల్పించడం ఈ కార్యాచరణ లక్ష్యంగా ఉంది. గుంతకల్ డివిజన్‌కు చెందిన అన్ని పోస్ట్ కమాండర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఈ అభివృద్ధిని ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు.

# పేరుకే ఆరోగ్యశ్రీ... నెట్‌వర్క్ ఆసుపత్రుల దందా..!




- ఆరోగ్యశ్రీ ఉన్నా వసూళ్లు!
- తూ.. తూ.. మంత్రంగా డా. ఎన్.టి.ఆర్ వైద్యసేవ
- పేరుకే పేదలందరికి ఆధునిక వైద్యం
- నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో టెస్టుల పేరుతో నిలువు దోపిడీ
- ఆరోగ్య మిత్ర టీం లీడర్స్ ఉన్నా.. లేనట్లే
- 3257 రోగాల ఆరోగ్యశ్రీలో ఉన్నా కొన్నింటికే వర్తింపు అంటూ దాటవేత
- డబ్బులిస్తే కొన్నింటికే ఓకే అయ్యేలా ఆరోగ్యశ్రీ నిర్వాహకులు తీరు
- కొత్తగా ఆరోగ్యశ్రీ అనుమతులు కావాలంటే రూ.లక్షల్లో డిమాండ్
- నెట్‌వర్క్ సెంటర్ల పరిధిని బట్టి నెల నెలా మామూళ్లు వసూలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ప్రభుత్వం మారిందంటే గత ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులను సామాన్యంగా ఉంచరు. కానీ ఆరోగ్యశ్రీ జిల్లా అధికార వ్యక్తులుగా ఇంకా కొనసాగుతున్నారంటే దీని వెనుకాలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సామాన్యంగా ఇతర అధికారులు చెప్పే సమాధానం ఆ వ్యక్తి పైనున్న వారికి డబ్బు ముట్టజెప్పి ఆ స్థానంలోనే కొనసాగుతున్నారనే చెప్పగలరు. ఈ ఆరోగ్యశ్రీ అధికారులపై కూడా కొన్ని సంఘాలు మంత్రులకు మాడా ఫిర్యాదు చేయడం జరిగింది.

**ఉన్నారా లేదా అన్నట్లుగా టీం, ఆరోగ్య మిత్రలు**

జిల్లాలో పదుల సంఖ్యలో నెట్వర్క్ ఆసుపత్రులు ఉన్నాయి. వీటిలో కొన్ని బాగా పేరుపొందిన ఆసుపత్రులు కలవు రోగులకు బెడ్స్‌ను బట్టి ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ అనుమతులు వర్తిస్తాయి. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో సరిగా వైద్యం అందదనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారు తప్పకుండా ముందు నెట్వర్క్ ఆస్పత్రులకు వెళ్తారు. చికిత్స నిమిత్తం యాక్సిడెంట్ , హార్ట్ ఎటాక్, గైనిక్, సీరియస్ గల కేసులు ఆరోగ్యశ్రీ కింద దాదాపు 3257 చికిత్సలకు ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది. సెంటర్లో ఆరోగ్యం మిత్ర డిస్క్ కో-ఆర్డినేటర్ మిత్రుల నంబర్లు ఉంటాయి. కానీ సమయానికి ఫోన్లు ఎత్తకపోవడం సిగ్నల్స్ లేకపోవడం జరుగుతుంది.

**ఆరోగ్యశ్రీ ఉన్నా వసూళ్లు..!** సీరియస్‌గా ఉన్నవ్యక్తికి ముందు వైద్యం చేయించుకోవాలనుకుంటారు. ఈ అవకాశాన్ని నెట్వర్క్ ప్రైవేటు ఆసుపత్రిలో వారు ముందుగా వివిధటెస్టులు, పరీక్షలు అంటూ అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. ఒకవేళ ఆపరేషన్ చేయాల్సి వస్తే అధిక మొత్తంలో

మిగతా 8లో

అనారోగ్యం పాలైన పేదవారికి మంచి వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం తీసుకొచ్చింది. కుటుంబంలో పెద్ద మరణిస్తే వీధుల పాలవుతుండడం, కుటుంబం విచ్ఛిన్నమై పోతుండడంతో కలత చెందిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. మొదట్లో వైద్యులు ఈ పథకం కారణంగా పేదలకు కార్పొరేట్ వైద్యం అందింది. అయితే రాను.. రానూ ఈ పథకం వ్యాపారంగా మారింది. ప్రైవేటు ఆస్పత్రులు కాసుల కోసం కక్కుర్తి పడుతున్నాయి. వాళ్ల ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ ఉందంటూ పబ్లిసిటీ చేసుకుని రోగుల వద్ద నుంచి అన్ని రకాల టెస్టుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అంతెందుకు ప్రతి ఆసుపత్రిలో కూడా ఒక ఆరోగ్యశ్రీ ప్రభుత్వ ప్రతినిధి ఉంటారు. వారు యాజమాన్యాలతో కుమ్మక్కవడంతో రోగులను డబ్బుకోసం పిండేస్తున్నారు.

## దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉండడం గర్వకారణం

### మంత్రి కొల్లు రవీంద్ర

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఇది ఒక మంచి ప్రభుత్వం ప్రజల నమ్మకంతో వచ్చినటువంటి ప్రభుత్వ ఈ కూటమి ప్రభుత్వం ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయన కృషితో సంవత్సరం కంటే ముందే ఇవాళ అభివృద్ధి చెందుతున్నటువంటి రాష్ట్రాల్లో దేశంలోనే రెండో స్థానంగా ఆంధ్రప్రదేశ్ రావడం నిజంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నమ్మకానికి చంద్రబాబు నాయుడు యొక్క పనితీరుకి ఇది ఒక నిదర్శనం తెలియజేస్తానం ఎందుకంటే గతంలో కూడా బిజినెస్‌లో ఫస్ట్ మొదటి ప్రథమ స్థానంలో నిలబడినటువంటి రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అన్నీ కూడా భ్రష్టు పట్టిపోయినాయి. ముఖ్యంగా జీడీపీ పూర్తిగా మరి ఏ రకంగా పడిపోయింది మనం చూసాం. ఇప్పుడు జీడీపీ 15 శాతానికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి కావాల్సిన మార్గాన్ని ముందుకు వెళ్తున్నారు. ఈ రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి మళ్ళీ మన రాష్ట్రానికి వస్తున్నాయి మొన్ననే ప్రధానమంత్రిగా వచ్చి విశాఖపట్నంలో దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల ఇన్వెస్ట్మెంట్స్‌కి శంకుస్థాపనలు గాని ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. ముఖ్యంగా ఇక్కడే పక్కన నెల్లూరు జిల్లాలో శ్రీసిటీ శంకు స్థాపన స్థాపించడం జరిగింది. అదేవిధంగా పెన్షన్లు 4000 కానీ అలాగే క్రానికల్ డిసీస్ ఉన్న వాళ్లకు గాని మొదటి తారీకున 98% పూర్తి చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. ఇవాళ హౌసింగ్ ఇచ్చే కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి. ఇవన్నీ కూడా చెప్పిన మాటలు నిలబెట్టుకొని ముందుకెళ్తున్నాం, అదేవిధంగా తల్లికి వందనం కార్యక్రమం స్కూల్ తెరిచే నాటికి ప్రతి బిడ్డకి ఇచ్చేలా ప్రాణాలిక రూపొందిస్తున్నాము. రైతులకు ఇచ్చే కార్యక్రమం కూడా మూడు దశల్లో ఇచ్చేలా ప్రణాళిక చేస్తున్నాము. రాష్ట్రమంతటా గుంతలు లేని రోడ్లు చేశాము, ఐదు సంవత్సరాలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు లేవు, ఇవాళ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రజలు ప్రతిపక్షంగా ఉండడానికి కూడా అర్హుడు కాదని చెప్పి 11 సీట్లు పరిమితం చేస్తే అసెంబ్లీకి కూడా



మిగతా 8లో

## పర్యావరణ పరిరక్షణకు తాబేళ్లు దోహదపడతాయి : కలెక్టర్

**గూడూరు, మేజర్‌న్యూస్:**

తాబేల్ల పరిరక్షణ అందిరి బాధ్యతని ఇవి పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదం చేస్తాయని కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారంఉదయం గుమ్మళ్ల దిబ్బ, శ్రీనివాసత్రం గ్రామాల వద్ద జిందాల్ పవర్‌సంస్థ ఆధ్వర్యంలో తాబేలు పిల్లలను సముద్రంలో వదిలే కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల మధ్య తాబేళ్ల సహజ సిద్ధమైన పునరుత్పత్తి ప్రక్రియ ప్రమాదంలో పడిందని పరి రక్షించాల్సిన బాధ్యత ఇలాంటి సంస్థలు తీసుకోవడం అభినందనీయమన్నారు. డిఎఫ్ఓ వివేక్ ఆనంద్ మాట్లాడుతూ తాబేళ్లు పునరుత్పత్తి సమయంలో సముద్రం నుంచి వెలుపలికి వచ్చి ఇసుకలో గుడ్డు పెట్టి పోతాయన్నారు. మడ అడవులు

మిగతా 2లో



## తహసిల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్ర చిల్లకూరులో రెవెన్యూ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని తహసిల్దార్ శ్రీనివాసరావు ప్రారంభించారు. బుధవారం మద్యాహ్నం కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మంచినీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. వేసవి కాలం ఎండల తీవ్రత తగ్గే వరకు కార్యాలయంకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీరు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పూర్ణ, మండల తెలుగుదేవం పార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లురెడ్డి, వెంకటేశ్వర్లు నాయుడు, విఆర్‌ఓలు రమణయ్య, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం రమాదేవి, శ్రీనివాసులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీస్ వ్యవస్థకు క్షమాపణ చెప్పాలి

**పుంగనూరు మేజర్ న్యూస్:** సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం రోజున సత్య సాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామ పర్యటనలో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల శాసనసభ్యులు మాట్లాడిన మాట తీరు చూస్తే చాలా బాధాకరమనిపిస్తుందన్నారు రక్షక బటులు అంటే రక్షణ కల్పించేవారు అటువంటి రక్షక బటులపై బట్టలు ఊడదీస్తాం అనే పదజాలాన్ని ఇప్పటికీ 9 నెలల కాలంలో రెండు సార్లు వాడడం చాలా బాధాకరమన్నారు పోలీసు వ్యవస్థ అంటే నీ ఇంటి పనిమనుషులు కాదు కదా నీవు ఐదు సంవత్సరాలు అధికారం చేసుంటావు వారి సర్వీస్ 35 సంవత్సరాలు ఉంటుంది ఆ ఒక్క వ్యవస్థ లేకపోతే మొత్తం సమాజం చిన్నాభిన్నమవుతుంది నీకు ఉదాహరణ కావాలంటే ఆపరేషన్ దుర్యోధన సినిమా ఒక్కసారి నీ ప్యాలెస్‌లో వేసుకొని చూడు కచ్చితంగా నీవు పోలీస్ వ్యవస్థకు క్షమాపణ చెప్పి తీరాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నూరుల్లా అనిల్ రాయల్ సయ్యద్, జగదీష్ మోహన్ నాయుడు ముబారక్ అప్రో జ్ అప్సర్ రాంపల్లి బాబా షబ్బీర్ నూర్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో రైతుల సమస్యలపై చొరవ చూపండి

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీదేవిని మండల తెలుగుదేశం నాయకులు కార్తీక్ నాయుడు, మునిచంద్రనాయుడు, రవి నాయుడు, మధు నాయుడు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆమెను శాలువా కప్పి పుష్పగుచ్చమిచ్చి స్వీట్స్‌ని అందజేసి ఘనంగా సన్మానించారు. వారు తహసిల్దార్‌తో మండలంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని, అలాగే రేషన్ షాపుల మార్పుల విషయం గురించి, కొత్తగా మంజూరు అవుతున్న ఇళ్లకు పొజిషన్ సర్టిఫికెట్స్ గురించి ఇంకా మండలంలో ఉన్న ఇతర సమస్యలను చర్చించడం జరిగింది. దీనికి తహసిల్దార్ శ్రీదేవి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని. రైతులు ప్రజలు సమస్యలు తన వద్దకు తీసుకొని వస్తే సత్వర పరిష్కారానికి ప్రయత్నిస్తానని ఆమె తెలియపరిచారు.



## భూ రీ సర్వేకు రైతులు సహకరించండి

**యదమరి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం చేపడుతున్న భూ రీ సర్వేకు రైతులు సహకరించాలని తాసిల్దార్ పార్థసారథి కోరారు. బుధవారం కోనాపల్లి , పెరియం బాడీ, గ్రామాల్లో రైతులతో గ్రామసభలు నిర్వహించారు. అనంతరం రైతులతో రీ సర్వే పై ర్యాలీ నిర్వహించారు. గ్రామం ఏర్పాటు చేసిన సమావేశంలో తాసిల్దార్ పార్థసారథి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భూరి సర్వే కార్యక్రమం మరింత పగడ్బందీగా చేపట్టి ప్రజలకు పారదర్శకంగా భూములను రీ సర్వే చేపడుతుందని తెలిపారు. కోనాపల్లి పెర్యంబడి రెవెన్యూ గ్రామాల్లోని రైతు లు రీ సర్వేకు సహకరించాలని కోరారు. గ్రామంలో పొలాల సరిహద్దులు గుర్తించేటప్పుడు సర్వే సిబ్బంది ముందుగా మీకు సమాచారం తెలియజేస్తారని తెలిపారు. రైతుల సమక్షంలోనే మీరు సాగు చేస్తున్న భూముల హద్దులు విస్తీర్ణం గుర్తించడం జరుగుతుందన్నారు. మొదటగా ప్రభుత్వ భూములను, గుర్తించి హద్దులు పొందుపరుస్తామని తెలిపారు. భూ రీ సర్వేలో ప్రతి రైతును భాగస్వామ్యం చేసివారి సమక్షంలోనే వారు అనుభవిస్తున్న భూములను సర్వే చేసి బౌండరీ స్ గుర్తిస్తారు అని తెలిపారు. ప్రతి రైతుకు పై రికార్డులు9 టు నోటీసుల సర్వే సిబ్బంది అందిస్తారు. రీ సర్వేలో రైతుకు ఏదైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే రీసర్వే సిబ్బంది మరియు అధికారులు రైతులు తెలియజేయాలని తెలిపారు. ఆ భూమిపై ఆర్ ఓ ఆర్ రీ సర్వే బౌండరీ చట్టానికి లోబడి అనుభవ దారులకు భూహక్కులు వారి భూములకు కూడా పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. . ఈ సమావేశంలో తాసిల్దార్ పార్థసారథి ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ,మండల సర్వేయర్ వంశీధర్, వీఆర్వోలు సుబ్బలక్ష్మి, సుబ్బయ్య, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణకు తాబేళ్లు దోహదపడతాయి : కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

అంతరించి పోతున్న సమయంలో గుడ్లను కాపాడి పిల్లలను సముద్రం వదలాల్సిన పరిస్థితులు ఏర్పడినట్లు పేర్కొన్నారు. ప్రకృతి సమతుల్యత కాపాడటంలో భాగంగా, అనాదిగా వస్తున్న జాతులను కాపాడుటలో స్వచ్చంద సంస్థలు, జిందాల్ సంస్థ సహకారం ఎంతైనా ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తహసిల్దార్‌లు శ్రీనివాసరావు (చిల్లకూరు), జయజయరావు (కోట)మండల తెలుగుదేశం అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటేశ్వరరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోట సతీష్‌యాదవ్. తమ్మినపట్టణం నాయకులు బక్తాని రామయ్య, మేకల వెంకయ్య, కోళంగారి సుబ్రహ్మణ్యం, నాగూరు, కొండూరు నాగూరు బాబు, రెండు గ్రామాల కాపులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ధోబి ఘాట్లకు మరమ్మత్తులు చేయండి

### రజక కార్పొరేషన్ చైర్మన్‌ను కోరిన డైరెక్టర్ కరాటే చంద్ర

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మెజర్‌న్యూస్:** చిత్తూరు ఉమ్మడి జిల్లాలో శిధిలమై పోయిన ధోబి ఘట్లకు మరమ్మత్తులు చేయించాలని రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి కి రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్లు కరాటే చంద్ర, అన్నాసముద్రం మధులు వినతి పత్రం సమర్పించారు. బుధవారం విజయవాడలోని బీసీ భవన్‌లో రాష్ట్ర రజక కార్పొరేషన్ కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. అనంతరం కరాటే చంద్ర అన్నసముద్రం మధులు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గత వైసిపి పాలనలో ధోబి ఘాట్ల నిర్మాణ పనులు చేపట్టిన దాఖలాలు అయితే ఎక్కడ లేవన్నారు. రజకులు ధోబిఘాట్లు లేక నానా అవస్థలు పడుతున్నారని, ఇప్పటికైనా జిల్లాలో దోభి ఘాట్ల నిర్మాణ పనులతో పాటు శిధిలమైపోయిన ధోబి ఘాట్ల మరమ్మతులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.అందుకు చైర్మన్ సావిత్రి సుముఖత వ్యక్తం చేసినట్లు కరాటే చంద్ర తెలిపారు.



## క్రీడాకారులకు అభినందనలు

**కోట, మేజర్‌న్యూస్:** 2024-2025 సంవత్సరమునకుగాను జేఎన్‌టీయు అనంతపురము తరుపున కోటమండలం విద్యానగర్ లోని ఎన్.బి.కె.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల నుండి వివిధ క్రీడాశాలలో జట్టు ఎంపికలలో పాల్గొని, ఎన్నిక కాబడి జెయన్‌టీయు అనంతపురము తరపున ప్రాతినిధ్యం వహించి కళాశాలకు, యూనివర్సిటీకి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన కళాశాల క్రీడాకారులను కళాశాల డైరెక్టర్ డాక్టర్. వి.విజయ కుమార్ రెడ్డి అభినందించారు. వ్యాయమ విద్య విభాగాధిపతి మల్లికార్జున రెడ్డి, అస్సిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్స్ శోభారాణి, రాము కుమార్, వెంకటేశ్వర్లు, అన్ని విభాగ అధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.





## మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన బీసీ నేత

### జిల్లాలో బీసీల అభివృద్ధికి సహకరించండి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘ దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం

**చిత్తూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం తిరుపతిలో మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ బీసీ విభాగ రాష్ట్ర మాజీ ఉప అధ్యక్షులు, దక్షిణాది రాష్ట్రాల బీసీ సంక్షేమ సంఘం ఇన్చార్జ్ షణ్ముగం కలిశారు. మంత్రిని సన్మానించి ఆయనతోపాటు తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనాన్ని చేసుకున్నారు. షణ్ముగం మాట్లాడుతూ టిడిపి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధికి ముందు కెళ్తూ ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న పలు సమస్యలను మంత్రికి వివరించారు ఆయన స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు షణ్ముగం తెలిపారు.జిల్లాలో బీసీలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నలిగి పోయారని వారిని ఆదుకొని అభివృద్ధికి తోడ్పడాలని ఆయన మంత్రి కోరారు. రాష్ట్రంలోని బీసీలను ఆదుకునేందుకు వేల కోట్ల రూపాయలను మంజూరు చేయడమే కాకుండా వారిని అన్ని విధాల ఆదుకుంటున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు.

# మున్సిపల్ ఛైర్మెన్‌పై అవిశ్వాసం.. వైసీపీ కైవసం

### అవిశ్వాసానికి వ్యతిరేకంగా నిలిచిన 19మంది వైఎస్‌ఆర్సిపి కౌన్సిలర్లు

### ఆరుగురు కౌన్సిలర్లు గైర్హాజరు

### పంతం నెగ్గించుకున్న నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి

**వెంకటగిరి మేజర్‌న్యూస్:** వెంకటగిరి పురపాలక చైర్ పర్సన్ నక్క భానుప్రియపై పెట్టిన అవిశ్వాస తీర్మానం ఉత్కంఠ పరిణామాల మధ్య బుధవారం వీగిపోయింది. మొత్తం 25 మంది కౌన్సిలర్లుకు గాను 19 మంది వైఎస్‌ఆర్సిపి కౌన్సిలర్లు అవిశ్వాసంకి వ్యతిరేకంగా నిలవడంతో ఆ తీర్మానం వీగిపోయినట్లు గూడూరు సబ్ కలెక్టర్, అవిశ్వాస తీర్మానం ప్రోసిడింగ్ అధికారి రాఘవేంద్ర మీనా ప్రకటించారు. మున్సిపాలిటీలో ఉన్న 25వార్డులో కౌన్సిలర్‌లు వైఎస్‌ఆర్సిపి తరుపున గెలపొందారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ముగ్గురు కౌన్సిలర్లు టిడిపిలో చేరారు. గత నెల 18వ తేదీన వెంకటగిరి మున్సిపల్ కౌన్సిల్ కొలువుదిరి నాలుగేళ్లు పూర్తయిన క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఉన్న నక్క భానుప్రియపై ఆ నెల 19వ తేదీన 16 మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌ని కలిసి అవిశ్వాస తీర్మానం పెట్టాలని ప్రతిపాదించారు. ఎన్నికల కమిషన్ గురువారం అవిశ్వాస తీర్మానం నిర్వహించగా వైఎస్‌ఆర్సిపి తరఫున 19 మంది కౌన్సిలర్లు నిలిచి అవిశ్వాస తీర్మానంకు వ్యతిరేకంగా ఓటు వేశారు. 6 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం సమావేశానికి గైర్హాజరయ్యారు. దీంతో అవిశ్వాస తీర్మానం విరిగిపోయినట్లు గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ప్రకటించారు. పంతం నెగ్గించుకున్న నేదురుమల్లి:రాష్ట్రంలో తొలిసారి అవిశ్వాస తీర్మానం వెంకటగిరి పురపాలక సంఘంలో పెట్టడం, దీనిలో ఎలాగైనా వైఎస్‌ఆర్సిపి పట్టు సడలకుండా పక్కా ప్రణాళికతో టిడిపి ప్రలోభాలు, బెదిరింపులకు లొంగకుండా వైఎస్‌ఆర్సిపి కౌన్సిలర్లు కు అండగా నిలిచి భరోసానిస్తూ వారినిపార్టీ ని వీడకుండా కట్టడి చేయగలరు. నాటకీయ పరిణామాల నడుమ గత పది రోజులుగా ఉత్కంఠ రేపిన మున్సిపల్ రాజకీయాలను నేదురుమల్లి మార్క్ రాజకీయంతో వైఎస్‌ఆర్సిపి ని మరింత పటిష్ట పరిచారు. ఈ పరిణామంతో టిడిపి అంతర్మథనంలో పడిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.



## పౌష్టికాహారంతో ఆరోగ్యవంతమైన పిల్లలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కమ్మువారిపాళెం గ్రామంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేణుకమ్మ పాల్గొన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. ఆరోగ్యవంతమైన చిన్నారుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని విధిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, అంగన్‌వాడి ఆకర్యకర్త రాధమ్మ, సహాయకురాలు. అచ్చెమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### మరొకరికి తీవ్రగాయాలు



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** 16వ నంబర్ జాతీయ రహదారిపై పూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవంగా గాయ పడ్డారు. చెన్నై నుంచి నెల్లూరు వైపు వెళ్లే మార్గంలో పూడి వద్ద ఆటో రిక్షా అదుపు తప్పి పక్కన వెళుతున్న వాహనాన్ని ఢీకొని రోడ్డు కింద కు పల్టీలు కొట్టిందని పోలీసులు తెలిపారు. ఆటో రిక్షాలో ఉన్న గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం వల్లిపేడు గ్రామానికి చెందిన ఇద్దరిలో ఆటో రిక్షా నడుపుతున్న పోలిబోయిన చెంచయ్యకు తీవ్ర గాయాలు కాగ, పోలిబోయిన చిన్నయ్య మృతి చెందారు. సంఘన జరిగిన వెంటనే స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న 108 సిబ్బంది వాహనంలో బాధితులను సూళ్లూరుపేట ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు చిన్నయ్య అప్పటికే మృతి చెందినట్లు తెలపగా చెంచయ్యకు ప్రథమ చికిత్స అనంతరం మేరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** వరదయ్య పాలెం మండలం రాచకండ్రిగ సమీపంలో నిలబడి ఉన్న వాహనాన్ని ఢీకొన్న ద్విచక్ర వాహనం విజయ్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తీవ్ర గాయాలుపాలైన వ్యక్తిని సూళ్లూరుపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలిం చారు. మృతి చెందిన విజయ్ బుచ్చినాయుడుకండ్రిగ మండలం కారణి గ్రామం వాసిగా గుర్తింపు విజయ్ కుటుంబానికి సంబంధించిన బంధు మిత్రుడు వరదరాజులు తీవ్ర గాయాలతో హాస్పిటల్‌కి తరలించారు.



## ఉచితంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రమేష్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, టెక్స్ బుక్స్ విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 85 మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్ మాట్లా డుతూ విద్యార్థులు బాగా చదువుకొని అత్యున్నత స్థాయి లో ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడాలని విద్యార్థిని విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్ అధ్యాపకులు సత్యనారాయణ, కళాశాల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పరిశ్రమలు స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలి

### 11న ఆందోళన : ఎమ్మెల్యే పాశం



**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలు స్థానిక యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చి సంవత్సరం దగ్గర పడుతున్న పరిశ్రమలు తమ వంతు సహకారం అందివ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి అన్ని విదాల సహాయ సహకారాలు పొందుతున్న పరిశ్రమలు స్థానిక యువతకు ప్రాధాన్యం ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. పలు మార్లు పరిశ్రమల ప్రతి నిధులు, అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నా కార్యరూపం దాల్చడం లేదని తెలిపారు. నియోజకవర్గంలో విస్తారంగా పారిశ్రామిక సంస్థలు ఉన్నా ఉపాధి లేక యువత ఇబ్బందులు పడుతున్నారంటే పరిస్థితులు అర్థం చేసుకోవాలన్నారు. పరిశ్రమల ప్రతినిధులు నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఈనెల 11న ధర్నా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులతో కలసి జిందాల్ పరిశ్రమ వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారులు కూడ పరిశ్రమల స్థాపనలో భూములు కోల్పోయి నిర్వాశితులుగా మారిన ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పరశ్రమలకు తగిన విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నా పరిశ్రమలు స్పందించక పోవడం వలనే ఆందోళనకు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు.

## మద్యం దుకాణాలు మాకొద్దు.. దుకాణాల యజమానులు

### ఎక్సైంజ్ మంత్రి కొల్లు రవీంద్రాను కలిసి వి.కోట మద్యం దుకాణాల యాజమాన్యం వినతి పత్రం

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో కర్ణాటక మద్యం ఏరులై పారుతోంది. వి.కోట మండలం కర్ణాటక సరిహద్దున ఉండడంతో మందు బాబులకు అచ్చొచ్చింది. పలుగ్రామాలు కొందరు మద్యం విక్రేతలు కర్ణాటక నుంచి మద్యం టెట్రాపాకెట్లను ఇక్కడికి అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. కర్ణాటక మద్యం విక్రయాలను అరికట్టాల్సిన సెబ్ అధికారులు చోద్యం చూస్తున్నారు. గతంలో ఎక్సైజ్ అధికారులు పల్లెలో గస్తీ తిరిగి మద్యం అమ్మకాలను అరికట్టేవారు. ప్రస్తుతం ఆపరిస్థితులు ఎక్కడా కనిపించడంలేదు. ప్రతి గ్రామంలోనూ 5 నుంచి 10 మంది అక్రమంగా కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తున్నారు. కర్ణాటక మద్యం షాపుల వల్ల ఆంధ్ర మద్యం షాపుల్లో వ్యాపారం జరగలేదని మద్యం దుకాణాల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటక మందు ఆంధ్రకు విచ్చలవిడిగా తరలిస్తున్నారని, మామూళ్లకు అలవాటు పడి కర్ణాటక మద్యం తరలిస్తూ ఉంటే చూసి చూడకుండా వ్యవహరిస్తున్నారని ఆంధ్ర మద్యం షాపుల యాజమాన్యలు ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటక, తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఆంధ్రకు సంబంధించిన వి.కోట మండలంలో విచ్చల విడిగా కర్ణాటక మద్యం అమ్మకాలు జరుగుతున్న ఎక్సైజ్ సిఐ భాగ్యలక్ష్మి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. సీఐ భాగ్యలక్ష్మి వల్ల ప్రభుత్వానికి కోట్లు నష్టం వాటిల్లుతోందని మద్యం దుకాణాల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు మద్యం షాపులు వద్దంటూ ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్రాను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ సీఐపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. వ్యాపారం జరగడంలేదని మేము లక్షలు కొద్ది అప్పులు తెచ్చి లాటరీ ద్వారా వైన్ షాపులు దక్కించుకున్నామని, మేము నష్టాల్లో కూరుకుపోయామని అప్పులు పాలవుతున్నామని మాకు వైన్ షాపులు అవసరంలేదన్నారు. ఇది ఇలా ఉండగా ఈడిగ వాళ్లకి ఇచ్చిన మద్యం దుకాణాన్ని ఎక్సైజ్ అధికారులు మామూలు తీసుకొని వాళ్లకు కేటాయించిన స్థలంలో కాకుండా వేరే స్థలంలో కేటాయించారని వైన్‌షాప్ యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చెందారు. ఇకనైనా కర్ణాటక మద్యం వి.కోటలో అరికట్టకపోతే మేము ఆత్మహత్య చేసుకోవడమే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సెబ్, పోలీసు అధికారులు నిద్రమత్తు, మద్యం మత్తు, మామూలు మత్తు వీడి కర్ణాటక అక్రమ మద్యం విక్రయాలు అరికట్టాలని ఆంధ్ర మద్యం దుకాణాల యాజమాన్యాలు కోరుతున్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎ.యం.రఘునాథ్, రాంబాబు, నాగరాజు, గుణశేఖర్ దిరాజ్ ఉన్నారు.



## సమాజ సేవకు పాటుపడాలి- ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** సమాజ సేవలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బెంగుళూరుకు చెందిన రైజ్ బయోనిక్స్ పలమనేరు హెల్పింగ్ హాండ్స్ జాయినింగ్ ద డాట్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలను ఉచితంగా అమర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన స్థానిక శాసన సభ్యులు నిర్వాహకులను అభినందించి జ్ఞాపికలను అంద జేశారు. ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా భావించి ప్రతి ఒక్కరూ వారి వారి శక్తి సామర్థ్యాల మేరకు సమాజానికి దోహదపడాలన్నారు. అనంతరం 27 మంది లబ్ధిదారులకు ఆయన సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరుకు చెందిన రైజ్ బయోనిక్స్ సీ.ఈ.ఓ అరుణ్, జాయినింగ్ ద డాట్స్ నిర్వాహకులు ధనంజయ, శ్రీపురం సీతా రామయ్య, పలమనేరు హెల్పింగ్ హ్యాండ్స్ శివ, జ్ఞానేష్, శక్తి, లోకేష్, చీఫ్ మొబలైజేషన్ ఆఫీసర్ జయప్రకాశ్ నాయుడు, భవిత టీచర్స్‌తో పాటు తులసినాథం నాయుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో అధ్వానంగా బస్సు సర్వీసుల నిర్వహణ

### డ్రైవర్ల కొరత, నిర్వహణ లోపంతో ఆగిపోతున్న బస్సులు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు ఆర్టీసీ డిపోకు చెందిన బస్సుల కోసం వివిధ మార్గాల్లో ప్రయాణికులు వేచి ఉండే పరిస్థితి. పైగా సమయపాలన పాటించడంలో నెంబర్ వన్ స్థానంలో ఉంటూ ప్రయాణకుల మన్ననలు పొందడంలో అగ్రశ్రేణిలో నిలిచింది. ఇందుకు గతంలో నడిపిన ఉదయం ఏడు గంటల సత్యవేడు టు మదనపల్లి బస్ సర్వీసు ఉదాహరణగా పేర్కొనవచ్చు. ఈ బస్సు సర్వీస్ కోసం తమిళనాడు ఊతుకోట,నాగలాపురం, పాలమంగళం, పుత్తూరు వంటి ప్రాంతాల్లో ప్రయాణికులు వేచి ఉండి ఎక్కేవారు. ఎందుకంటే నిర్ణీత సమయానికి ప్రయాణికులను వారి గమన స్థానంలో చేర్చడంలో సత్యవేడు ఆర్టీసీ బస్సులు అందవేసిన చేయిగా మారింది. ఇదంతా ఒకప్పుడు అయితే పరిస్థితి ఇప్పుడు ఇందుకు భిన్నంగా మారింది. ప్రస్తుతం సత్యవేడు ఆర్టీసీ డిపోలో బస్సు సర్వీసుల నిర్వహణ అధ్వానంగా మారినట్టు ప్రయాణికులు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా డిపోలో డ్రైవర్ల కొరతతో పాటు నిర్వహణ లోపం వల్ల వివిధ రూట్లో పలు బస్ సర్వీసులు అర్ధాంతరంగా ఆగిపోతున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. ఏ బస్సు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ప్రయాణికులు నెలకొంటుంది. పైగా సమయపాలనలో ఆర్టీసీ డిపో పూర్తిగా గాడి తప్పినట్టు ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. డిపోలో 46 బస్ సర్వీసులు నడుస్తున్నట్టు సమాచారం. ఇందులో కూడా డ్రైవర్ లేదంటే ప్రత్యామ్నాయంగా బస్సు సర్వీసులు నడపాల్సిన పోయి ఏకంగా బస్సులను ఆపే పరిస్థితి దాపురించాయి.డిపోలో ప్రస్తుతం దాదాపు 20 మంది డ్రైవర్ల కొరత ఉన్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో ఆయా రోట్లో ప్రయాణికులు గంటలకొద్దీ వేచి ఉన్న ఇవేవీ పట్టించుకోకుండా ఉన్న ఫలంగా బస్సులను ఆపేయడం సర్వ సాధారణంగా మారిపోయింది. ఒక్కసారైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు సత్యవేడు ఆర్టీసీ డిపో నిర్వహణపై కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ఇప్పటికైనా దీనిపై ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి సత్యవేడు ఆర్టీసీ డిపోలో బస్ సర్వీసులు సక్రమంగా నడిచేలా తగు చర్యలు తీసుకోవడంతో పాటు అస్తవ్యస్తంగా మారిన నిర్వహణను గాడిలో పెట్టడానికి చొరవ చూపి మెరుగైన సేవలు అందించాలని ప్రయాణికులు పలువురు కోరుతున్నారు.



# పూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాం



**- మ్యాంగో బోర్డును సాధించే వరకు విశ్రమించే పశక్తే లేదు**
**- మామిడి పల్ప్‌ను కొనుగోలు చేసే అంశాన్ని పరిశీలించాలని టీటీడీని కోరాం**
**- మామిడి రైతులకు అండగా ఉంటాం..**
**- కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి..**
**- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్**

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని...చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు పేర్కొన్నారు. పూతలపట్టు నియోజకవర్గం మామిడి పంటకు ప్రసిద్ధి అని..ఈ నేపథ్యంలోనే మామిడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మ్యాంగో బోర్డును సాధించాలనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నట్లు వారు తెలిపారు. అదేసమయంలో మామిడి పల్ప్ కొనుగోలు చేసే అంశాన్ని పరిశీలించాలని టీటీడీని కోరినట్లు చెప్పారు. పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, గుండ్లపల్లె గ్రామ పంచాయతీ, వెంకటాపురం, ఎస్‌డబ్ల్యూ, శ్రీరామతీర్థ సేవాశ్రమం, పేయన్న గారి పల్లె ఏడబ్ల్యూ, జీ.గొల్లపల్లె బస్‌స్టాప్ టు పరిసర ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, అంగన్వాడీ కేంద్రం కాంపౌండ్ వాల్, గ్రావెల్ రోడ్లను బుధవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్, చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సిఆర్.రాజన్, ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ఐరాల మండలం టిడిపి మండలాధ్యక్షుడు గిరి నాయుడు, మాజీ జడ్పిటిసి లత, టీడీపీ నేత గిరినాయుడు, పార్టీ మహిళా నాయకురాలు చందన స్రవంతి, జనసేన నేత పురుషోత్తం, మండల మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివ, కూటమి నాయకులు వాసు, మదనమోహన్, నవీన్, చందు, గణేష్, కిషోర్, మహాలక్ష్మి తదితరులతో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు గుండ్లపల్లె పంచాయతీకి చేరుకున్న అతిథులకు ఐరాల మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా చూస్తూ అందుకు అనుగుణంగా పనిచేస్తున్నారని చెప్పారు. సీ.యం. బాటలోనే తాము కూడా నడుస్తూ తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నామని తెలిపారు. పల్లె ప్రాంతాల ప్రగతి కోసం పాటుపడుతున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించి, నిధులు కేటాయిస్తున్నామన్నారు. ఆధునిక యుగంలో ప్రబలే రోగాల బారి నుంచి ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అందుకోసం చిత్తూరు పార్లమెంటులో ప్రాంతీయ ఆరోగ్యాల కేంద్రాల పనితీరును మెరుగుపరుస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమం కోరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరిచిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వ్యక్తిగతంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం కూడా పురోభివృద్ధి వైపు పయనిస్తుందని చిత్తూరు ఎంపి అభిప్రాయపడ్డారు. పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ పూతలపట్టు నియోజకవర్గ అభ్యున్నతి కోసం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, తాను ఐక్యంగా పనిచేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమమే తమ అజెండా అన్నారు. పచ్చని పల్లె ప్రాంతాలన్నీ ప్రగతివైపు నడిపించాలన్నదే తమ అభిమతమన్నారు. ఇప్పటికే కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ఐరాల మండలం టిడిపి మండలాధ్యక్షుడు గిరి నాయుడు.. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ కృషిని కొనియాడారు. అదే సమయంలో మ్యాంగో రైతులను ఆదుకోవాలని, మ్యాంగో పల్ప్‌ను టీటీడీ కొనుగోలు చేసేందుకు సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఎంపీ, ఎమ్మెల్యేలు సానుకూలంగా స్పందించారు. మామిడి పల్ప్ విషయాన్ని ఇప్పటికే కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాల దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సి.ఆర్. రాజన్, పూతలపట్టు మండలం టిడిపి మండలాధ్యక్షుడు దొరబాబు, ఎంపీపీ మురళీ, ఎంపీటీసీ బాలకృష్ణమ నాయుడు, టీటీడీ సీనియర్ నేతలు చంద్రమౌళి, గోపి, క్లస్టర్ ఇంచార్జ్ రవి, కార్యక్రమ నిర్వాహకులు మురళి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం చిత్తూరు లోని ఎమ్మెల్యే కార్యాలయంలోని ప్రజాదర్బార్ లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి నియోజకవర్గంలోని గుడిపాల, చిత్తూరు రూరల్, చిత్తూరు నగరపాలక సంస్థ నుంచి ప్రజలు తరలివచ్చి వినతుల సమర్పించారు. ప్రధానంగా పింఛన్లు మంజూరు చేయాలని, రెవెన్యూకు సంబంధించి భూ సమస్యలు, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల కోసం, ఇతర వ్యక్తిగత సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. ప్రజా సమస్యలను ఎమ్మెల్యే సావధానంగా విని.. పరిష్కారం కోసం అక్కడికక్కడే అధికారులతో చర్చించి చర్యలు తీసుకున్నారు. బుధవారం నాటి కార్యక్రమంలో మొత్తం 68 వినతులు, ఫిర్యాదులు అందాయి. వీటిని సంబంధిత శాఖల అధికారులు తక్షణం క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తహశీల్దార్లు జయంతి, లోకేశ్వరీ, ఎంఈఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా. లోకేష్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## నూతన రథంలో శివపార్వతులు ఊరేగింపు

**నగరి, మేజర్‌న్యూస్:** నగరిలో 27 వ సంవత్సర పంగుణోత్తర తిరు కళ్యాణ బ్రహ్మోత్సవం సందర్భంగా నగరి పట్టణంలో కొలువై వున్న శ్రీ కామాక్షి సమేత కరకంతేశ్వర స్వామి ఆలయం నందు 27 వ సంవత్సర పంగుణోత్తర తిరు కళ్యాణ బ్రహ్మోత్సవం ప్రారంభమైనది, దీనిని పురస్కరించుకొని ఉదయం 9 గం శివపార్వతులను నూతన రథంలో మేళా వాయిద్యాలతో, కోలాటాల నడుమ అంగరంగ వైభవంగా ఆ శివపార్వతులను మాడ వీధుల యందు శివ నామ స్వరం తో తాడ్ల సహాయంతో శివ భక్తుల చే ఊరేగించారు, పెద్ద ఎత్తున భక్తులు హారతితో బ్రహ్మ రథం పట్టారు ఉప్పు మిరియాలతో రథం పై చల్లి తమ ముక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ మహోత్తర కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, ఉబయ దారులు భక్తులు పాల్గొన్నారు.



## వేడుకగా కోదండ రామస్వామి కళ్యాణోత్సవం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్నమ్మ రెడ్డి కండ్రిగ గ్రామంలో కోదండ రామస్వామి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా బుధవారం నిర్వహించారు. స్థానిక గ్రామస్తులు కోదండ రెడ్డి పార్వతమ్మలు స్వామివారి కళ్యాణోత్సవానికి ఉబేదార్లుగా వ్యవహరించారు. దీంతో ఆలయ అర్చకులు శివ శర్మ వేదమంత్రాలు మధ్య పచ్చ తోరణాల పందిరిలో శ్రీ దండ రామస్వామి సమేత సీతా అమ్మల కళ్యాణోత్సవాన్ని ఘనంగా చేపట్టారు. కోదండ రామస్వామి కళ్యాణోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. దీంతో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## బిసిలు బట్టలు విప్పుతావా జగన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర నాయకులు మండిపడ్డారు. సందర్భంగా వారు మాట్లాడుతూ..విధి నిర్వహణలో పక్షపాత రహితంగా ఉంటూ, చట్టాన్ని అనుసరించిపై అధికారులు సూచనలతో పనిచేస్తున్న పోలీసు వ్యవస్థలో మా బిసిలు బట్టలు విప్పుతావా జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ప్రశ్నించారు. రాగద్వేషాలకు అతీతంగా విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉంటూ చట్టప్రకారం నడుచుకునే రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ను ఏకవచనంతో సంబోధిస్తూ, అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడిన జగన్ రెడ్డి వెంటనే బిసి సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ లాంటి ఓ క్రిమినల్ నాయకుడిగా ఉంటే ఎంతటి ప్రమాదమో నిన్న మరోసారి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అర్థమై ఉంటుందని తెలుపుతూ, అనంతపురం జిల్లా రాప్తాడులో కురుబ లింగమయ్య కుటుంబాన్ని ఓదార్చే నెపంతో, బలప్రదర్శన ప్లాన్ అమలు చేశారు. సెన్సిటివ్ ప్రాంతం అని ముందే అప్రమత్తమైన పోలీసు అధికారులు 1100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ, ప్రభుత్వంపై బురద జల్లాలనే దురుద్దేశంతో వైసిపి అల్లరి మూకలు పోలీసులతో కావాలనే ఘర్షణ పడటం, తిరిగి పోలీసులనే నిందించడం జగన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని ఆరోపించారు. ఒంటి మీద ఖాకీ చొక్కా పడాలంటే ఎంత కష్టపడాలో తెలుసా జగన్ ? ఒక మహిళా ఎస్పీని పట్టుకొని బట్టలు ఊడదీస్తా అంటావా ? ఇదేనా నీ తల్లిదండ్రులు నీకు నేర్పిన సంస్కారం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ. అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, పద్మశాలి సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు చింతగింజల సునీల్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు భాస్కర్, మణి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## రూ.1,332 కోట్లతో రైల్వే డబుల్ లైన్ : బీజేపీ జిల్లా అధ్యక్షులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా బిజెపి నాయకుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కృషి పలితంగా బుధవారం కేంద్ర మంత్రి వర్గం తిరుపతి కాట్పాడి వయా చిత్తూరు రైల్వే డబుల్ లైన్ 104 కిలోమీటర్ల దూరం ఏర్పాటు చేయుటకు గాను 1,332 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని బుధవారం బిజెపి కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు. డబుల్ లైన్ ఏర్పాటు చేయడం ద్వారా అనేక ఎక్స్ ప్రెస్ రైల్లు ఈ మార్గంలో వస్తాయని, దీని కారణంగా ఇక్కడ పరిశ్రమలలో తయారు చేసే వస్తువులు, రైతుల వ్యవసాయ పంటలు దేశంలోని అనేక ప్రాంతాలకు ఎగుమతి చేయవచ్చుమని, పలితంగా చిత్తూరు జిల్లా పారిశ్రామికంగా, వ్యవసాయ పరముగా అభివృద్ధి సాధించడంతో పాటు అనేక మందికి ఉపాధి అవకాశాలు కులుగుతాయని,చిత్తూరు ప్రజల చిరకాల కోరిక తీర్చిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరికి బీజేపీ చిత్తూరు జిల్లా బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.





# తిరుపతిలో పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలి

## - కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 25 వార్డులో గల కర్ణాల వీధి, అరవల్లి వీధి, వేశాలమ్మ గుడి వీధి, బలిజ వీధి తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వస్తున్న పారిశుద్ధ్య పనులు బాగా చేపట్టాలని అన్నారు. ప్రతి వీధిలో చెత్త వాహనం వచ్చేలా చూడాలని అన్నారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ భారత్ లో తిరుపతి ముందుస్థానంలో ఉండేలా ప్రజలు సహకరించాలని అన్నారు. ప్రతి ఇంటి వద్ద చెత్త సేకరణ జరుగుతోందని అనరు తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని అన్నారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ నరసింహచారి, మునిసిపల్ ఇంజినీర్ తులసి , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ రాజు, ఏసిపి బాలాజీ, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# నైపుణ్యం కలిగిన వారికి ఉపాధి అవకాశాలు

**- ఖైదీలు శిక్ష అనంతరం ఆర్థికంగా ఎదగడానికి బ్యాంక్ ఋణాలు మంజూరుకు చర్యలు**
**- చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వృత్తిరీత్యా నైపుణ్యం కలిగిన వారికి మాత్రమే ఉపాధి అవకాశాలు ఎక్కువ వస్తాయని, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ద్వారా మెరుగైన వృత్తి నైపుణ్య శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా జైలులో ఖైదీలకు సంకల్ప- స్కిల్ ట్రైనింగ్ కింద మల్టీ స్కిల్ ట్రేడ్ కింద శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ ల ప్రధానం కార్యక్రమము నకు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నైపుణ్యం కలిగిన వారికి ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, ఏసి మెకానిక్ వంటి వృత్తుల వారు నైపుణ్యాన్ని పెంచుకుని ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఖైదీలు శిక్ష అనంతరం సత్ప్రవర్తనతో ఆర్థికంగా ఎదగడానికి సంకల్ప-స్కిల్ ట్రైనింగ్ కింద మల్టీ స్కిల్ ట్రేడ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, భవిష్యత్తులో ఈ కార్యక్రమం ద్వారా మరింతమందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. డిఆర్డిఏ, స్కిల్ డెవలప్మెంట్ అధికారుల ద్వారా ఎస్ బి ఐ, యూనియన్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంకుల ద్వారా ఋణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, తద్వారా వారు పొందిన నైపుణ్య శిక్షణ మేరకు ఉపాధి ఏర్పాటు చేసుకోవచ్చన్నారు.జిల్లా జైల్ సుపెరింటెండెట్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఫిబ్రవరి 18 నుండి మార్చి 24 వరకు 34 మంది జైలు ఖైదీలకు డి ఆర్ డి ఏ, స్కిల్ డెవలప్మెంట్, న్యాక్ సమన్వయంతో మల్టీ స్కిల్ ట్రేడ్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. ఖైదీలందరికీ విజయవంతంగా శిక్షణా తరగతులు పూర్తి చేయడం జరిగిందని,ఈ కార్యక్రమం ద్వారా శిక్ష అనంతరం పౌర సమాజం లోకి అడుగుపెట్టిన అనంతరం ఎటువంటి తప్పులు చేయకుండా సత్ప్రవర్తన, సన్మార్గంలో నడవడానికి మార్గం చూపడం జరుగుతుందన్నారు. జిల్లాలో జైల్ లో మహిళా ఖైదీలు ఉన్నారని, వీరికి టైలరింగ్ వృత్తిలో శిక్షణ అందిస్తే భవిష్యత్తులో ఉపాధి కలుగుతుందని కలెక్టర్ ను కోరారు.ఖైదీల సంక్షేమం నిమిత్తం శిక్ష ముగిసిన అనంతరం జీవనోపాధుల కొరకు మెరుగైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నారని, ఓపెన్ క్లాస్ ద్వారా 10వ తరగతి శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఏ పిడి శ్రీదేవి, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి గుణశేఖర్, న్యాక్ ఏడి సతీష్,జైల్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే అమర్



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు ఆర్టీసీ బస్టాండు రూపు రేఖలు మారనున్నాయి.ఇక్కడి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి చొరవతో ప్రభుత్వం ఈ బస్టాండ్ ను పీపీపీ(ప్రభుత్వం, ప్రజలు,ప్రైవేట్) విధానం ద్వారా అభివృద్ధి చేసేందుకు ఎంపిక చేసింది. ఈ విధానం ద్వారా ప్రస్తుత బస్టాండ్ దశ, దిశ మారడమే గాక ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగానూ నిలవనుంది. ప్రస్తుతం ఇక్కడ నాలుగు ప్లాట్ ఫాంలు మాత్రమే కలిగి ఉండడంతో ప్రయాణికుల రద్దీ తో ఏమాత్రం సరిపోవడం లేదు. దీనికి తోడు గత ప్రభుత్వంలో దాదాపు 13 సర్వీసులను అప్పటి ప్రజా ప్రతినిధులు ఇతర ప్రాంతాలకు తరలించడంతో ఎంతో ప్రాశస్త్యం ఉన్న డిపో, బస్టాండ్ లు వెలవెల పోయే పరిస్థితికి చేరింది. ఇలా ఉండగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి డిపో పూర్వ వైభవానికి పూనుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన రెండు మూడు నెలల్లోనే నూతన సర్వీసులను ఆయన ప్రారంభించారు. అందులో భాగంగా ప్రస్తుతం బస్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. పీపీపీ విధానం ద్వారా బస్టాండ్లో సుమారు పది ప్లాట్ ఫాం ల ఏర్పాటుతో పాటు షాపింగ్ గదుల నిర్మాణం ప్రయాణికులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతో బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో డిపో మేనేజర్ స్వామి, సిబ్బందితో కలసి ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రయాణికులకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆ కోణంలో ప్రణాకలు రూపొందించాలని అధికారులకు ఆయన సూచించారు. ఇక్కడి నుంచి తరలించిన బస్సు సర్వీసులు త్వరలోనే తిరిగి పునరుద్ధరించేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఎలా ఉండగా రేపు బైరెడ్డిపల్లి మండలంలోని తీర్థం- దాసర్ల పల్లె సర్వీసును ప్రారంభించినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఏదేమైనా పీపీపీ విధానంలో పలమనేరు బస్టాండుకు మహర్దశ రానుంది. అని చెప్పవచ్చు అన్నారు.

# అద్భుత రాజధాని అమరావతి సిద్ధమవుతోంది

## - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అత్యున్నత స్థాయిలో అద్భుత రాజధానిగా అమరావతి సిద్ధమవుతోందని ఏప్రిల్ 15న దేశ ప్రధాని అమరావతి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కష్టం, కృషి ఫలితంగా అత్యున్నత ప్రమాణాలతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రూపుదిద్దుకుంటుందన్నారు. అమరావతి ప్రాంత ప్రజలకు భరోసా ఇస్తూ ముఖ్యమంత్రి సొంత ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం శుభ సూచికమన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యలు వేగంగా పరిష్కారం అవుతున్నాయని నాటి వైకాపా ప్రభుత్వం వైఫల్యం కారణంగానే చాలామంది లబ్ధిదారులు ప్రస్తుతం సంక్షేమ పథకాల కోసం అర్జీలు సమర్పిస్తున్నట్లు చెప్పారు. నాటి ప్రభుత్వంలో చాలా మందికి పింఛన్లు తొలగించారని వారంతా ప్రస్తుతం పెన్షన్ల కోసం అర్జీలు సమర్పిస్తున్నట్లు చెప్పారు. మౌలిక సదుపాయాలైన సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వీధి దీపాలు, నీటి సమస్యలు, పారిశుద్ధ్య సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.



# తిరుపతి-పాకాల-కాట్పాడి రైలు మార్గ డబ్లింగ్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం : కేంద్ర మంత్రికి ఎంపీ ధన్యవాదాలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తన నిరంతర ప్రయత్నాలతో మరో ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం సాధించారు. తిరుపతి-పాకాల-కాట్పాడి రైలు మార్గాన్ని డబుల్ లైన్‌గా అభివృద్ధి చేయడానికి డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ మొత్తం 104 కిలోమీటర్ల పొడవుతో, దాదాపు రూ.1332 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లోని మూడు జిల్లాల్లో ఈ లైన్ విస్తరించబడి ఉంది. ఈ లైన్ నిర్మాణంతో తిరుపతి, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాలకి ప్రయాణ సమయం తగ్గి, ప్రయాణికులకు సౌలభ్యంగా ఉంటుందని ఎంపీ గురుమూర్తి తెలిపారు. రవాణా సామర్థ్యం తోపాటుగా వ్యయం కూడా తగ్గుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాంతీయ అభివృద్ధిపై గణనీయమైన ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం వద్ద ఆమోదింపజేయడంలో ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఆయన గతంలో కేంద్ర రైల్వే మంత్రిని కలిసి విన్నవించడం, రైల్వే శాఖకు సంబంధించిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ కు కూడా సమస్యను గూర్చి వివరించారు. ఇండియన్ రైల్వే బోర్డు ఛైర్మన్, సిఈఓలతో సమావేశం కావడం ద్వారా ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఇవన్నీ కలిపి కేంద్రం నుండి ఆమోదం రాకడానికి కీలకంగా నిలిచాయి. ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ లభించిన నేపథ్యంలో ఎంపీ గురుమూర్తి కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర రైల్వే మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీవారి చల్లని చూపు రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.



# ఒంటిమిట్ట శ్రీసీతా రాముల కల్యాణానికి తిరుమల లడ్డూ

**తిరుమల, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలు సిద్ధమయ్యాయి. తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ -2లో బుధవారం శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూల ప్యాకింగ్ నిర్వహించారు. డిప్యూటీ ఈవో (జనరల్) శివప్రసాద్, ఏఈవో బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది మహిళా, పురుష శ్రీవారి సేవకులు 70 వేల లడ్డూలను ప్యాకింగ్ చేశారు.కడపజిల్లా ఒంటిమిట్టలో జరుగుతున్న శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11వ తేదీ సాయంత్రం 6:30 నుంచి 8:30 గంటల మధ్య అత్యంత వైభవంగా జరిగే రాష్ట్ర పండుగ శ్రీ సీతా రాముల కల్యాణంలో పాల్గొనే భక్తులకు ఈ లడ్డూలను ప్రసాదంగా అందజేయనున్నారు. కార్యక్రమంలో శ్రీవారి సేవా సిబ్బంది పాల్గొన్నారు.





## నూతన ఆర్టీసి బస్సులును ప్రారంభించిన ఎమ్మెల్యే విజయశ్రీ

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట ఆర్టీసి బస్ డిపో నుండి రెండు నూతన బస్సులను ప్రారంబించిందుకు స్థానిక శాశన సభ్యురాలు డాక్టర్ నెల వల విజయ శ్రీ బుధవారం పట్టణ ప్రాంతంలో ఉన్న బస్టాండ్ కు విచ్చేశారు. ఎమ్.ఎల్.ఎ.కి డిపో మేనేజర్ ఘనంగా స్వాగతం పలికారు అనంతరం పచ్చ జెండా ఊపుతూ బస్సులను ప్రారంభించారు. ఈ రెండు బస్సులు ఒకటి సూళ్లూరుపేట నుండి నెల్లూరికి మరో బస్సు సూళ్లూరుపేట నుండి విజయవాడకు నడుస్తాయని అన్నారు. బస్సుల యొక్క కొరత పై రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి దుష్టికి తీసుకు పోవడం జరిగిందని అన్నారు. త్వరలో సూళ్లూరుపేట నుండి బెంగుళ్లూరుకు కూడ బస్సులను నడిపెలా చర్యలు తీసుకుంటామని ఆమె వెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.సి సిబ్బంది, సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, శ్రీనీవాసులు నాయుడు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు వైద్య పరీక్షలు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** పుంగనూరు నియోజక వర్గం చౌడేపల్లి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో 60 మంది హై రిస్క్ గర్భవతులను పరీక్షించి మందులు, సూచనలు, తల్లి బిడ్డ సురక్షిత ప్రస్తావనానికి సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు, సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకం కింద ప్రతినెల 9వ తేదీన ఈ కార్యక్రమం జరుగుతున్నది ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ పార్వతమ్మ, పి హెచ్ ఎన్ కృష్ణవేణి అమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## పంచాయతీలను తనిఖీ చేసిన జిల్లా అధికారి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం గ్రామపంచాయతీ, సురేంద్ర నగరం గ్రామపంచాయతీల యందు పారిశుధ్య పనులలో భాగంగా రోడ్డుపైన రహదారుల కు ఇరు వైపులా ఉన్న పేడ దిబ్బలు చెత్త దిబ్బలు జె.సి.బి యంత్రం ద్వారా తొలగించడ మైనది. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కార్యదర్శులకు సూచించారు. వేసవిలో పంచాయతీలలో త్రాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలన్నారు. పైప్లైన్ లీకేజీ లేకుండా చూసుకోవాలని, త్రాగునీటిని వృధా చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రమౌళి, స్థానిక సర్పంచులు ధనంజయవర్మ , పెరియస్వామి రెడ్డి ఇన్చార్జి ఈ ఓపిఆర్డి నాగరత్నమ్మ పంచాయతీ కార్యదర్శులు హరికృష్ణ, సెల్వి, కార్మికులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం ఆలత్తూరు పంచాయతీ తురక మెట్ట గ్రామంలో చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి గత మూడు నెలలుగా సరైన వీధిలైట్లు లేక చీకట్లో ప్రజలు, ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని గత వారంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల దినములో గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ ఫిర్యాదు చేయడంతో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి మీరు దీపాలు ఏర్పాటు చేయాలని చెప్పడంతో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు బుధవారం పంచాయతీ సెక్రటరీ ద్వారా లైన్మెన్ కి చెప్పి లైట్లు వేయించడం జరిగింది, మా సమస్యను పరిష్కరించినందుకు శాసనసభ్యులకు ఎంపీడీవో కు విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షులు వేలయుదం గౌడ్, జనసేన మండల అధ్యక్షులు శోభన్ బాబు, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ పరీక్షలకు ప్రైవేటుగా హాజరవుటకు దరఖాస్తులు ఆహ్వానం

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ నందు ఎలక్ట్రీషన్ ఎలక్ట్రానిక్స్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, ట్రేడ్లలో ప్రైవేటుగా పరీక్షలు నందు హాజరవుటకు అర్హత కలిగిన వారి నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు, ఐటిఐ నందు కోర్సులు పూర్తిచేసిన మాజీ శిక్షణార్థులు అనుబంధం ట్రేడ్ ప్రైవేట్ అభ్యర్థులుగా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు, ఆసక్తిగల అభ్యర్థులు 12 లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు 9160012999,9160960999, ఉన్నారు.

## ఇంటి పన్ను, ఖాళీ జాగా పన్నులు సకాలంలో చెల్లించండి

**– మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పురపాల సంఘం మున్సిపల్ పన్నులు చెల్లింపులు ద్వారా 5 శాతం రాయితీనీ సద్వినియోగం చేసుకుని ఇంటి పన్నులు చెల్లించాలని శ్రీకాళహస్తి పట్టణం మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్ తెలిపారు. శ్రీకాళహస్తి మున్సిపల్ శాఖ పరిధిలో 2025 – 26 సంవత్సరంకు గాను ఇంటి పన్ను, ఖాళీ జాగా పన్నులు చెల్లించడం ద్వారా ఐదు శాతం రాయితీ లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 2025. 26 మొదటి, రెండవ అర్థ సంవత్సరపు ఇంటి పన్నులు ఖాళీ జాగా పన్నులు ఏప్రిల్ 30 వతేదీ లోపు ఏకకాలంలో చెల్లించిన వారికి 5 శాతం రాయికి ఇస్తున్నట్లు తెలిపారు. వీటికోసం కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేయడం జరిగిందని, సెలవు దినములలో కూడా పన్నులు స్వీకరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆన్లైన్ ద్వారా కూడా ప్రజలు మున్సిపల్ పన్నులను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. నీటి కుళాయి పన్నులు బకాయిలు అధికంగా ఉన్నాయని వాటిని కూడా చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## కూటమి ప్రభుత్వం ఆశాలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**నగరి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం రాష్ట్ర సమితి పిలుపునిచ్చిన సందర్భంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో నగరి అర్బన్ యుపిఎస్ కొత్తపేట, సత్ర వాడలో వైద్యాధికారులకు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రుక్మిణి నీరజ గీత ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం .ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ రాజ్యసభలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ ఆశాలకు వేతనాలు పెంచి ఉద్యోగ గుర్తింపు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది . మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు గ్రాజువిటీ కింద లడ్డు 50,000, 60 సంవత్సరాలు నుండి 62 సంవత్సరాల వయోపరిమించిన పెంచుతూ మేటర్నటీ లీవుల కింద 180 రోజులు ఇస్తామని ప్రకటించడం జరిగింది. ప్రకటనకు పరిమితం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన విధంగా జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు . ఆశాలకు



వేతనాలు పెంచాలని ఉద్యోగానికి భద్రత కల్పించాలని ఆశాల సమస్యలన్నింటినీ పరీక్ష పరిష్కరించాలని కోరారు. మేము గత 18 సంవత్సరాలుగా గర్భవతులకు, బాలింతలకు, నవజాత శిశువులకు సేవలు అందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను, ఆరోగ్య సూత్రాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో తెస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఉషారాణి జిల్లా సహాయ కార్యదర్శి పవిత్ర, నాయకులు మమతా ప్రియ మీనా నీరజా గీతా రుక్మని, ఆశలు పాల్గొన్నారు.



## చట్ట సభల్లో ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** చట్ట సభలలో ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలని ముదిరాజ్ రాష్ట్ర మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్‌రావు కోరారు. విజయవాడ నుంచి తిరుపతికి వెళుతున్న ఆయనను నాయుడుపేటలోని మల్లాం కూడలి వద్ద గోనుపల్లి గురుమూర్తి కార్యాలయంలో ముదిరాజ్ సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. ఆయనతో పాటు నాయుడుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన ఆశా చెంచుకృష్ణయ్యను సైతం ముదిరాజ్ సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 29లక్షలకు పైగా ముదిరాజ్‌లు ఉండగా కుల గణలలో తక్కువగా చేసి చూపిస్తున్నారన్నారు. బీసీలలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజ్‌లకు చట్ట సభల్లో గుర్తింపు తీసుకువచ్చేలా ఎమ్మెల్సీలతో పాటు ఇతర పదవులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మాజీ అధ్యక్షులు వెంకటనారాయణ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు భువనగిరి శేషగిరిరావు, పాము రవికుమార్ ముదిరాజ్, పెరుమాళ్ల వీరన్న ముదిరాజ్, మణిమేల రాజేష్ ముదిరాజ్, కనకట్ల మోహన్ ముదిరాజ్, గోనుపల్లి గురుమూర్తి, గునిశెట్టి గోపాల్ ముదిరాజ్, గరిక సుబ్రమణ్యం ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

## తానా విజేతకు ఘన సన్మానం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రతిష్టాత్మక తానా నవలల పోటీలో బాలసాహిత్య విభాగంలో బహుమతి గెలుచుకున్న వెదురుకుప్పం యువ రచయిత “పేట యుగంధర్” కు బుధవారం తిరుపతిలో



సన్మానం జరి గింది. తిరుపతి జిల్లా రచయితల సంఘం, వేమన విజ్ఞాన కేంద్రం వారు సంయుక్తంగా కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.వి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి చేతుల మీదుగా రచయితకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ ప్రియులు ఆచార్య గొర్లపాటి దామోదర్ నాయుడు, ఆకుల మల్లేశ్వర రావు, డాక్టర్ మన్నవ గంగాధర్ ప్రసాద్, ఏనుగు అంకమ నాయుడు, ఆచార్య సర్వోత్తమరావు, టెంకాయల దామోదర్, ఆర్ సి కృష్ణ స్వామి రాజు, డాక్టర్ మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ లో చెలరేగిన మంటలు..

**– అదుపులోకి తీకొచ్చిన ఫైర్ సిబ్బంది**



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట హైవే ప్రక్కన ఉన్న పురపాలక చెత్త డంపింగ్ యార్డులో ప్రమాదకరంగా మంటలు చెలరేగడంతో హైవే పై వాహనాలకు అంత రాయడం ఏర్పడి పట్టణ మంత పొగ కమ్మేసింది. విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్ కె. చిన్నయ్య తమ సిబ్బంది తో సంఘటనా స్థలానికి చెరుకుని ఫైర్ సిబ్బందికి అటు హైవే సిబ్బందికి. షార్ ఫైర్ సిబ్బందికి సమాచారాన్ని చేరవేయడంతో ఫైర్ ఇంజన్లు మున్సిపాలటికి సంబంధించిన వాటర్ ట్యాంకర్ల ద్వారా మంటలను అదుపు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ మంటలను త్వరతగతిన స్పందించి మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియ చేశారు. అదే విధంగా పోగలను కూడ రెండు రోజుల్లో నిర్మూలిస్తామని అన్నారు. డంపింగ్ యార్డు కు ప్రభుత్వ భూమిని కెటా ఇంచిన వెంటనే అక్కడకు మార్చడం. జరుగుతుందని అన్నారు.

## ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని బొమ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రష్మిత ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రశ్మిత మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గర్భవతులందరికీ తగు జాగ్రత్తలు వివరిం చారు.. ఈ కార్యక్రమం 2016 ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వ ర్యంలో పీఎం ఎస్ఎం ఎ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మం ముఖ్య ఉద్దేశం మాతృత్వ మరణాలను తగ్గించడం, శిశు మర ణాలు తగ్గించడం ఐ ఆర్ సి ఈ గర్భవతులను గుర్తించడం. గర్భవ తులు ఏవైనా లోపాలు ఉంటే ఈ కార్యక్రమం ద్వారా చికిత్సను ఉచి తంగా, ప్రతి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో చికిత్స నిర్వహించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఒక మండల వైద్యాధికారి మరియు గైనాలజిస్టు ఉంటారు. రెండు లేదా మూడు నెలలు గర్భవతులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స ప్రారంభించాలన్నారు. ప్రతినెల 9 10 వ తేదీలలో ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమం అందుబాటులో ఉంటుందని డాక్టర్ రష్మిత తెలిపారు. కార్యక్రమంలో నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గర్భవతులు పాల్గొన్నారు.



## నూతన ఆర్టీసి బస్సులును ప్రారంభించిన ఎమ్మెల్యే విజయశ్రీ

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట ఆర్టీసి బస్ డిపో నుండి రెండు నూతన బస్సులను ప్రారంబించిందుకు స్థానిక శాశన సభ్యురాలు డాక్టర్ నెల వల విజయ శ్రీ బుధవారం పట్టణ ప్రాంతంలో ఉన్న బస్టాండ్ కు విచ్చేశారు. ఎమ్.ఎల్.ఎ.కి డిపో మేనేజర్ ఘనంగా స్వాగతం పలికారు అనంతరం పచ్చ జెండా ఊపుతూ బస్సులను ప్రారంభించారు. ఈ రెండు బస్సులు ఒకటి సూళ్లూరుపేట నుండి నెల్లూరికి మరో బస్సు సూళ్లూరుపేట నుండి విజయవాడకు నడుస్తాయని అన్నారు. బస్సుల యొక్క కొరత పై రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి దుష్టికి తీసుకు పోవడం జరిగిందని అన్నారు. త్వరలో సూళ్లూరుపేట నుండి బెంగుళ్లూరుకు కూడ బస్సులను నడిపెలా చర్యలు తీసుకుంటామని ఆమె వెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.సి సిబ్బంది, సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, శ్రీనీవాసులు నాయుడు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు వైద్య పరీక్షలు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** పుంగనూరు నియోజక వర్గం చౌడేపల్లి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో 60 మంది హై రిస్క్ గర్భవతులను పరీక్షించి మందులు, సూచనలు, తల్లి బిడ్డ సురక్షిత ప్రస్తావనానికి సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు, సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకం కింద ప్రతినెల 9వ తేదీన ఈ కార్యక్రమం జరుగుతున్నది ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ పార్వతమ్మ, పి హెచ్ ఎన్ కృష్ణవేణి అమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## పంచాయతీలను తనిఖీ చేసిన జిల్లా అధికారి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం గ్రామపంచాయతీ, సురేంద్ర నగరం గ్రామపంచాయతీల యందు పారిశుధ్య పనులలో భాగంగా రోడ్డుపైన రహదారుల కు ఇరు వైపులా ఉన్న పేడ దిబ్బలు చెత్త దిబ్బలు జె.సి.బి యంత్రం ద్వారా తొలగించడ మైనది. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కార్యదర్శులకు సూచించారు. వేసవిలో పంచాయతీలలో త్రాగునీటి సమస్య లేకుండా చూసు కోవాలన్నారు. పైప్లైన్ లీకేజీ లేకుండా చూసుకోవాలని, త్రాగునీటిని వృధా చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రమౌళి, స్థానిక సర్పంచులు ధనంజయవర్మ , పెరియస్వామి రెడ్డి ఇన్చార్జి ఈ ఓపిఆర్‌డి నాగరత్నమ్మ పంచాయతీ కార్యదర్శులు హరికృష్ణ, సెల్వి, కార్మికులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం ఆలత్తూరు పంచాయతీ తురక మెట్ట గ్రామంలో చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి గత మూడు నెలలుగా సరైన వీధిలైట్లు లేక చీకట్లో ప్రజలు, ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని గత వారంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల దినములో గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ ఫిర్యాదు చేయడంతో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి మీరు దీపాలు ఏర్పాటు చేయాలని చెప్పడంతో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు బుధవారం పంచాయతీ సెక్రటరీ ద్వారా లైన్మెన్ కి చెప్పి లైట్లు వేయించడం జరిగింది, మా సమస్యను పరిష్కరించినందుకు శాసనసభ్యులకు ఎంపీడీవో కు విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షులు వేలయుదం గౌడ్, జనసేన మండల అధ్యక్షులు శోభన్ బాబు, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ పరీక్షలకు ప్రైవేటుగా హాజరవుటకు దరఖాస్తులు ఆహ్వానం

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ నందు ఎలక్ట్రీషన్ ఎలక్ట్రానిక్స్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, ట్రేడ్లలో ప్రైవేటుగా పరీక్షలు నందు హాజరవుటకు అర్హత కలిగిన వారి నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు, ఐటిఐ నందు కోర్సులు పూర్తిచేసిన మాజీ శిక్షణార్థులు అనుబంధం ట్రేడ్ ప్రైవేట్ అభ్యర్థులుగా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు, ఆసక్తిగల అభ్యర్థులు 12 లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు 9160012999,9160960999, ఉన్నారు.

## వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**- సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోండి**
**- ఆరోగ్య సూత్రాలను పాటించండి : ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** ఎండలు మండుతున్న దరిమిలా, వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండి..ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రజలకు సూచించారు. పెరికే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం చిత్తూరులోని సియస్ఐ చర్చిలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపును ఎంపీ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మెడికల్ క్యాంపు నిర్వహించిన పెరికే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరికే వరప్రసాద్ ను ఈ సందర్భంగా ఎంపీ అభినందించారు. ఉచితంగా పరీక్షల నిర్వహించుకున్న రోగులకు ఆయన మందులను పంపిణీ చేశారు. మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షల నిర్వహించుకొని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అశోక్, సిఎయస్.ఐ. చర్చ్ మత పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.





## తేదేపాలో సభ్యత్వం గర్వకారణం

**- ఎమ్మెల్యే గురజాల**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం పొందడం పార్టీలో కుటుంబ సభ్యులుగా చేరడం ఎంతో గర్వకారణంగా ఉందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఇటీవల చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఎమ్మెల్యే పార్టీ శాశ్వత సభ్యత్వం నమోదు చేసుకున్నారు. సభ్యత్వ నమోదు గుర్తింపు కార్డులు బుధవారం రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి అందాయి. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు సునీల్ కుమార్ బుధవారం ఎమ్మెల్యే శాశ్వత సభ్యత్వ నమోదు గుర్తింపు కార్డును అందించారు.

## సూర్య వార్తకు స్పదన- అధికార్లకు వందనం

**- చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల జూనియర్ అసిస్టెంట్ సాయి కుమార్ పై విచారణ**
**- భాదితునికి మరణ ధృవీకరణ పత్రం మంజూరు**
**- సాయికుమార్‌పై సిఎం ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలు అన్ని అవాస్తవం**
**- ప్రభుత్వ ప్రధాన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సి. అరుణకుమార్**





**ఐరాల మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల (వైద్యవిధాన పరిషత్ చిత్తూరు) పరిపాలన భవనంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఇరముని సాయికుమార్‌పై యం.సుధాకర్ అనే భాదితుడు ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రికి గత నెల మార్చి 1 వతేది శనివారం ఫిర్యాదు చేసినట్లు నేటి జాతీయ తెలుగుదినపత్రిక సూర్య నందు అదే నెల 5 వతేది బుధవారం "చిత్తూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాల జూనియర్ అసిస్టెంట్ పై సిఎం కి ఫిర్యాదు" అనేశీర్షిక వెలువడిన సంగతి వితమే. దీంతో సంబందిత జిల్లా ప్రభుత్వ అధికార్లు స్పదించి మార్చి 6 వతేది జిల్లా ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ప్రధాన వైద్య శాల పరిపాలన భవనంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఇరముని సాయికుమార్ పై విచారణ చేపట్టి నట్లు జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల సూపరింటెం డెంట్ డాక్టర్ సి.అరుణకుమార్ తెలిపారు. ఐరాల మండలం పుత్రమద్ది గ్రామ పంచాయతీ కురప్పల్లి గ్రామంలో స్థిర కాపురం ఉన్న లేట్ యం.అన్నామలై కుమారుడు యం.మునస్వామి(65) అనారోగ్యం కారణంగా 2018 జూన్ 22 వతేది శుక్రవారం సాయంత్రం 6 :47 గంటలకు చిత్తూరు జిల్లా ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు యం/ ఎఫ్ ఓపి 201806 2264 నెంబరు గల ఔట్ పెషింట్ రశీదు పొందియున్నారు. అయితే మునస్వామి స్వయానా సోదరుడు ఎం.సుధాకర్ మరణ ధృవీకరణ పత్రం కోసం వినతిపత్రంతో పాటు మృతుని ఆధార్ కార్డు,రేషన్ కార్డు, ఔట్ పెషింట్ ఒరిజనల్ సర్టిఫికెట్, బాధితుని ఆధార్ కార్డు వంటి జిరాక్స్ కాపీలు ఆధారాలుతో జతపరిసి లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేయకనే కార్యాలయం చుట్టూ తిరిగి పోవడం కారణంగా మునస్వామి మరణ ధృవీ కరణపత్రం సకాలంలో అందజేయలేకపోవడం జరిగింది. అందుచేత బాధితుడి యం.సుధాకర్ మనస్థపానికి గురై సీఎం చంద్రబాబుకు మార్చి 1 వతేది జూనియర్ అసిస్టెంట్ ఇరముని సాయికుమార్‌పై మరణ ధృవీకరణ పత్రం ఖరీదు 50 వేలు రూపాయలు, విధినిర్వహణలో మద్యం మత్తులో వీరంగం, అసభ్యకరంగా ప్రవర్తించిన జూనియర్ అసిస్టెంట్ , ఫైళ్ళు దులపాలంటే పైసాలు ఎవ్వల్చిందే, జూనియర్ అసిస్టెంట్ విధినిర్వహణలో రౌడీ యిజం అనే ఆరోపణలు అన్ని అవాస్తమని విచారణలో వెల్లడైంద ని చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సి. అరుణకుమార్ మేజర్ న్యూస్‌కు మంగళవారం తెలిపారు. అనంతరం యం.సుధాకర్ ఆధారాలతో చేసుకున్న దరఖాస్తు మేరకు రికార్డులు పరిశీలించి ఈ నెల 8 వతేది మంగళవారం బాధితునికి ఎం .మునస్వామి మరణ ధృవీకరణ పత్రంను సూపరింటెండెంట్ బాధితునికి అందజేశారు. దీంతో బాధితుడు సంతృప్తి వ్యక్తం చేశాడు. తన అన్న మునస్వామికి సంబంధించిన మరణధృవీకరణ పత్రం బాధితుడు మా అన్న మునస్వామి పేరుతో మరణ ధృవీకరణ పత్రం మంజూరుకు కారణమైన నేటి జాతీయ తెలుగు దినపత్రిక యజమాన్యాననికి బాధితుడు యం.సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## మబ్బు దేవనారాయణ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**తిరుపతి ప్రెస్ క్లబ్ (మేజర్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మబ్బు దేవనారాయణ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని బుధవారం ఆయనకు పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు, అనధికారులు ఆయనను కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మబ్బు యువసేన, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుష్పావతి యాదవ్ మబ్బు దేవ నారాయణ రెడ్డి ని కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్వాడి పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలి

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం చెల్లూరు గ్రామం గుండ్ల కండ్రిగ గ్రాము అంగన్వాడి సెంటర్స్ కలిసి పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ పోషణ పక్వాడ ఈనెల ఏప్రిల్ 22 వరకు జరుగుతాయన్నారు. ఈ పోషణ కార్యక్రమం 1000 రోజులు పోషణ ఆహారం లోకంలో ఉన్న పిల్లలను గుర్తించి వారికి తగిన విధంగా పోషకాహారం అందేటట్లు చూసి,1 నుండి 6 సంవత్సరాలు పిల్లలు బరువు ఎత్తు వారి స్థితి విదానం నుండి సరైన స్థితికి వచ్చేటట్లు తీసుకోవలసిన జాగ్రత్తలును గ్రామంలో ఉన్న లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ కృష్ణ మంజరి, సూపర్వైజర్ శ్రీదేవి, అంగ న్వాడి కార్యకర్తలు రేవతమ్మ లీలావతి, శైలజ,లక్ష్మి హెల్త్ సూపర్వైజర్ సుబ్ర మణ్యం, కస్తూరమ్మ, లావణ్య, ప్రభావతి, ఆశ వర్కర్ శారద పాల్గొన్నారు.



# ఫలించిన చిత్తూరు ఎంపీ కృషి

**తిరుపతి- కాట్పాడి డబుల్ లైన్ రైల్వే ట్రాక్ పనులకు 1,332 కోట్ల నిధులు మంజూరు చేసిన కేంద్రం**

**టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుపతి కాట్పాడి డబుల్ లైన్ రైల్వే ట్రాక్ పనులకు 1,332 కోట్ల నిధులు మంజూరు చేయడానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ విశేష కృషి చేసారని టీడీపీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ తెలిపారు. బుధవారం అయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోదండ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో తిరుపతి కాట్పాడి రైల్వేలైన్ డబ్లింగ్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదమునకు విశేష కృషి చేసిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ ప్రయత్నం పై హర్షం వ్యక్తం చేశారు. తిరుపతి –కాట్పాడి రైల్వే లైన్ డబ్బింగ్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, తిరుపతి – కాట్పాడి వయా చిత్తూరు రైల్వే డబుల్ లైన్ ఏర్పాటుకు కేంద్రం 1,332 కోట్లు మంజూరు చేసిందని, 104 కి.మీల డబుల్ లైన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోద ముద్ర వేసిందని, తిరుపతి కాట్పాడి డబుల్ లైన్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎన్నికల సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు హామీ ఇచ్చారు.



ఈ విషయంగా పలుమార్లు కేంద్ర రైల్వే మంత్రిని కలిసి తిరుపతి కాట్పాడి డబుల్ లైన్ ఏర్పాటు విషయంగా ప్రస్తావించడంతో కేంద్రం ఈ పనులకు ఆమోదముద్ర వేసిందని, దీంతో చిత్తూరు అభివృద్ధికి కీలక అడుగు కాబోతోందని, గతంలో చిత్తూరు రైల్వే స్టేషన్‌లో ఆగని ఎక్స్ప్రెస్ రైళ్ళు జిల్లా కేంద్రమైన చిత్తూరు రైల్వేస్టేషన్లో ఆగనున్నాయని, పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి, తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీకాళహస్తి ఆలయం, కాణిపాకం, గోల్డ్ అండ్ టెంపుల్ వంటి ఆలయాలను సందర్శించాలనుకునే భక్తులకు, కేంద్ర రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయం సౌలభ్యంగా మారిందని, అంతేకాకుండా తిరుపతి –కాట్పాడి రైల్వే లైన్ డబ్బింగ్ తో టూరిజం హబ్‌గా మారే అవకాశం ఉందిని, జిల్లా కేంద్రమైన చిత్తూరు జిల్లా రైల్వే స్టేషన్లో ఎక్స్ప్రెస్ రైళ్ళను నిలుపుదల చేసి, ప్రయాణికులకు వెసులుబాటు కల్పించాలని, తిరుపతి కాట్పాడి రైల్వే డబుల్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ, కేంద్ర రైల్వే శాఖామంత్రికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు విజ్ఞప్తి చేయడంతో పాటు, పార్లమెంట్లో ప్రస్తావించడం, లిఖితపూర్వకంగా సమర్పించిన వినతికి, కేంద్ర రైల్వే శాఖ సానుకూలంగా స్పందించిందని, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు విన్నపాన్ని మన్నించిందని, కేంద్ర ప్రభుత్వం చూపిన చొరవకు చిత్తూరు ప్రజల తరపున ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లా కలెక్టర్, ఐఐటి డైరెక్టర్ పలు అంశాలపై చర్చలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ముఖ్యమంత్రి వినూత్న ఆలోచన మేరకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుతో ఐదు (సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్) హబ్‌ల ఏర్పాటుతో, తద్వారా కొత్త టెక్నాలజీ ఆవిష్కరణలకు ముందుకు వచ్చే విద్యార్థులకు అన్ని విధాలా సపోర్ట్ అందించి నూతన ఆవిష్కరణలకు దోహద పడేలా ఈ కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని, ఆదానీ, అమర్‌రాజ, నవ యుగ పరిశ్రమల సహకారంతో ఐఐటి తిరుపతి సరికొత్త టెక్నాలజీ ఆవిష్కరణల ఇన్నోవేషన్‌ల కొరకు సరి కొత్త ఐడియా లతో ఆవిష్కరణలకు వచ్చే విద్యార్థులకు సాఫ్ట్వేర్, హార్డ్ వేర్ అన్ని విధాల సపోర్ట్ అందించి దక్షిణ ఆంధ్ర కవర్ చేసేలా ఐఐటీ, తిరుపతి స్పోక్ హబ్‌గా ఉండను న్నదని, దానికి సంబంధించిన పలు అంశాలపై బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.ఎస్‌తో ఐఐటి డైరెక్టర్ ప్రొ.సత్యనారాయణ కలిసి చర్చించారు.



# పేరుకే ఆరోగ్యశ్రీ... నెట్‌వర్క్ ఆసుపత్రుల దందా..!

**(మొదటిపేజీ తరువాయి)**

డబ్బులు వసూలు చేస్తారు. అధిక మొత్తంలో డబ్బులు వస్తుంది చేయడమే కాకుండా వారిని నమ్మించి ఆరోగ్యశ్రీ వచ్చేలా ప్రయత్నం చేస్తాం ఆన్లైన్లో పెట్టామంటూ వ్యవహరిస్తున్నారు. టీం లీడర్స్ సరిగా గుర్తించక వైద్యం ఎలా అందుతుందో రోగులను కూడా పట్టించుకోకుండా నెట్వర్క్ ఆసుపత్రి వారితో వత్తానుగా వ్యవహరిస్తున్నారు.

**ఆరోగ్యశ్రీ అనుమతులు కావాలంటే లక్షల్లో వసూళ్లు**

ఆరోగ్యశ్రీ అనుమతులు కావాలంటే విజయవాడ, జిల్లా కోఆర్డినేటర్ టీం కలిసి అక్కడికి వెళ్లి మున్సిపాలిటీ పర్మిషన్, ఫైర్,బెడ్స్ 50 ఉన్నాయా లేదా డాక్టర్స్ యొక్క ఏపీఎంసీ రిజిస్ట్రేషైన్ అన్ని పరిశీలిస్తారు. టీము వెళ్లిన తర్వాత ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ అక్కడి ఫోటోస్ అన్ని పత్రాలను స్కాన్ చేసి ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కమిటీకి పంపిస్తారు. ఇవన్నీ నడిచేలోగా కాలయాపన అవుతుందని ఆసుపత్రి పెట్టబోయే వారి నుంచి ఎక్కువ మొత్తంలో లక్షల్లో వసూలకు పాల్పడుతున్నారు.

**నెట్‌వర్క్ ఆసుపత్రుల నిర్వాహకం**

రోగికి చేస్తున్న వైద్యం ట్రీట్మెంట్ కాలయాపన చేస్తూ రోగికి చికిత్స నిమిత్తమై ఖర్చులను చూసి బాధితులు బంధువులు ఆయా ఆస్పత్రుల దగ్గర నిలదీయడంతో వారి బండారాలు పూర్తిస్థాయిలో వెల్లడి అవుతున్నాయి. ఆరోగ్యశ్రీ ఉన్న టెస్టుల పేరుతో లక్షల్లో వసూలు చేస్తూ మెరుగైన వైద్యం కోసం అని చెబుతూ ప్రవేట్ నెట్వర్క్ ఆస్పత్రులు చేస్తున్న మోసాలను ఎన్నో ఉన్నాయి. కొన్ని హాస్పిటల్స్ వైద్యం సరిగా చేయకపోవడం నిర్లక్ష్యం కారణమని ఆందోళన చేపట్టిన ఘటనలు చాలానే ఉన్నాయి.

# దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉండడం గర్వకారణం

**(మొదటిపేజీ తరువాయి)**

రాకుండా తిరుగుతాడు అలాగే సిగ్గు లేకుండా శవ రాజకీయాలు చేయడానికి బయలుదేరాడు. అనంతపురంలో రాప్తాడు నియోజకవర్గంలో ఒక కుటుంబ తగాదాల్లో జరిగినటువంటి సంఘటన రాజకీయం చేయడానికి దిగజారుతున్నాడు. 200 మంది తెలుగుదేశం కార్యకర్తలను చంపి పొట్టన పెట్టుకున్నటువంటి వాస్తవం కాదా జగన్మోహన్ రెడ్డి . తోట చంద్రయ్యను కోడి కత్తితో కోడిని కోసినట్టు చంపింది వాస్తవం కాదా జగన్మోహన్ రెడ్డి, ముక్కు పచ్చలారని పసిగందును పెట్రోల్ పోసి తగలబెట్టింది వాస్తవం కాదా. ఇవాళ అతనికి రక్షణగా ఉన్నటువంటి పోలీసుల్ని బట్టలూడదీసి మాట్లాడుతున్నాడు అంటే నీ మీద క్రిమినల్ కేసు పెట్టాలా లేదా నేను అడుగుతున్న, మీరు వాంటెడ్‌గా అక్కడ జనాన్ని రెచ్చగొట్టి రాళ్లు కర్రలు విసిరేసి అక్కడొక భయాందోళన వాతావరణం సృష్టించాలని మీరు చేసింది వాస్తవం కాదా. ఇవాళ మేము ఒక మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి అన్ని జిల్లాలను కలుపుకొని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలని ఆలోచిస్తున్నాము 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుంది. మంత్రి నారా లోకేష్ ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ అన్ని జిల్లాల్లో స్కిల్ సెన్సెస్ చేస్తూ విద్యా విధానాల్లో మార్పులు తీసుకొస్తూ వాళ్ల నైపుణ్యాన్ని పెంచుకుంటూ ఎంప్లాయ్మెంట్ క్రియేట్ చేయడానికి ముందుకెళున్నాం. ఇవాళ ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్నీ కూడా ముఖ్యమంత్రి డ్రీం ప్రాజెక్ట్ పోలవరం ఒక లైఫ్ లైన్ కింద తొందర్లో మారబోతుంది. 80,000 కోట్లు ఖర్చు అయ్యే అవకాశం ఉంది, దీని ద్వారానే రెవెన్యూ జనరేట్ అయ్యేలా ప్రణాళికల రూపొందిస్తూ లిస్టులు గాని జనరేషన్ గాని సోలార్‌పవర్ గాని దీని ద్వారా చేయాలని అలాగే ప్రపంచంలోనే ఇది మోడల్గా ఉండాలని ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, మాజీ ఎమ్మెల్యే తిరుపతి పార్టీ ఇన్చార్జి సుగుణమ్మ, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ , ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివ, రాష్ట్ర నాయకులు బిజీ కృష్ణ యాదవ్, తిరుపతి జనరల్‌సెక్రెటరీ మహేష్ యాదవ్ పార్లమెంట్ సెక్రటరీ యశ్వంత్ రెడ్డి, శంకర్ యాదవ్, మీడియా కోఆర్డినేటర్ చంగయ్య తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## జిల్లాలో బీసీల అభివృద్ధికి సహకరించండి

– మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన జిల్లా బిసి నాయకుడు శ్రీధర్ యాదవ్



**చిత్తూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను బుధవారం తిరుపతిలో మర్యాదపూర్వకంగా జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధికి ముందుకెళ్తూ ఉందని అన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను మంత్రికి వివరించారు. ఆయన స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు శ్రీధర్ తెలిపారు.జిల్లాలో బీసీలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నలిగి పోయారని వారిని ఆదుకొని అభివృద్ధికి తోడ్పడాలని ఆయన మంత్రిని కోరారు.

## గ్రామ కంఠం భూములు కాపాడండి - మల్లంపల్లి గ్రామస్తులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం అముడూరు రెవెన్యూ మల్లంపల్లి గ్రామంలో సర్వే నంబర్ 300/10 లో 1.92 ఎకరాలు ప్రభుత్వ గ్రామకంఠం భూములను వైసీపీ కి చెందిన ఎంపీపీకి సంబంధించిన వారు కబ్జా చేసి పట్టాలు చేసుకోవడానికి పన్నాగాలు పన్నుతున్నారని, ఆ భూమిని కాపాడాలని బుధవారం గ్రామస్థులు జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి వినుత కోటాకి శ్రీకాళహస్తి పట్టణం పార్టీ కార్యాలయంలో వినతి ఇచ్చారు. ఈ ప్రభుత్వ గ్రామకంఠం భూమిలో గ్రామస్థులు కోసం ,ప్రజల కోసం ప్రభుత్వ ఆసుపత్రి లేక పిల్లలకి ప్లే గ్రౌండ్ లాంటివి ఏర్పాటు చేసుకోవాలి అనుకుంటున్నామని , అలా కాకుండా కొంత మంది కబ్జా చెయ్యాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళినా పట్టించుకోలేదని తెలిపారు. ఈ సమస్యను వినుత కోటా వెంటనే శ్రీకాళహస్తి ఆర్.డి.ఓ భానుప్రకాష్ రెడ్డికి తెలిపి మల్లంపల్లి గ్రామస్థులు భూములు కబ్జాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే స్పందించిన ఆర్.డి.ఓ తక్షణమే చర్యలు తీసుకుని కబ్జాలను అడ్డుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో మాధురితో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయానికి 12 టన్నుల కూరగాయలు

– 80 వేల నిమ్మకాయలు వితరణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** కర్ణాటక రాష్ట్రం బంగారు తిరుపతిమార్కెట్ యార్డ్ నుండి కోలార్ ఎమ్మెల్యే మంజునాథ్ మరియు వారి మిత్ర బృందం చే తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధాలయమైన ఒంటిమిట్ట కోదండ రామస్వామి వారి ఆలయానికి ఈనెల 11న నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవానికి విచ్చేసే భక్తుల అన్నప్రసాద వితరణ కొరకు ఏ కూరగాయలను నిమ్మకాయలను ఉపయోగించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వారు పలమనేరుకు చెందిన కాపు పల్లి డాక్టర్ రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి వాహనంలో తరలించినట్లు రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ సేవలో రవీంద్రారెడ్డి మిత్ర బృందం పాల్గొన్నారు.




## ప్రకృతి వ్యవసాయాన్ని చేసుకొనే అవకాశం కల్పించాలి



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు డివిజన్ పరిధిలో ఉన్న 7 మండలాల వ్యవసాయ అధికారులు ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో చిత్తూరు జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ.... ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రి మన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతిలో 1 నుంచి 5 సంవత్సరాలు ఒక సంవత్సరం ఖాళీగా ఉన్నా బీడు భూములలో రైతులందరినీ ప్రోత్సహించి ఖచ్చితంగా వేయించాలని అదేవిధంగా విత్తనం నుంచి విత్తనం వరకు ప్రకృతి వ్యవసాయం చేసేటటువంటి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చి వారి సంఖ్యను పెంచి ఎక్కువ మొత్తంలో ఈ ప్రకృతి వ్యవసాయం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, మరి ముఖ్యంగా పశుగ్రాసం కొరకు రైతులు ఎక్కువగా యూరియా వాడుతున్నారని కావున పసుగ్రాసాన్ని ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో సాగు చేసి యూరియా వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, నాన్ పెస్టిసైడ్ మేనేజ్మెంట్ షాపులను కూడా ఎక్కువ మొత్తంలో పెట్టి రైతులకు,ద్రవ జీవామృతం పంచం గవ్య, ఇతర కషాయాలు కూడా తయారు చేసి అందజేయాలని తద్వారా రైతులకు ప్రకృతి వ్యవసాయాన్ని చేసుకునే అవకాశం ఉంటుందనిఅలాగే కిచెన్ గార్డెన్స్ ఏ.టీ.ఎం.ఎ గ్రేడ్ ఇతర ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులందరికీ కూడా తెలియజేసి వీటిని పాటించే విధంగా తగిన చర్యలు తీసుకుని ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకుని దాన్ని బాగా అమలుచేసి ఇచ్చిన టార్గెట్లను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బందినీ ఆదేశించారు. తర్వాత 7 మండలాల వ్యవసాయ అధికారులుతో సమీక్ష నిర్వహిస్తూ యాంత్రికరణ పథకం కింద ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని పీ.ఎం కిసాన్ 20 వ ఇన్స్టాల్మెంట్ పడాలంటే భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా ఏపీఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కిసాన్ డ్రోన్ పథకం గురించి ఇతర పథకాలన్నీ కూడా నిర్దేశించి సమయంలోపు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పలమనేరు మండలంలో కూర్మాయి గ్రామంలో దేశియా వరి వంగడాలు పండిస్తున్న చందూల్ కుమార్ రెడ్డి పొలం పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ విధానంలోవారు సాగు చేసిన 40 రకాల టమాటో విత్తన నిల్వలను పరిశీలించారు.భూమి ఆగ్రో బయో ఫ్యూచర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కొలమాసనపల్లిలో తనిఖీ చేశారు, ఈ తనిఖీలో భాగంగా ముడిసరుకులను పరిశీలించారు.కార్యక్రమంలో7 మండలాల వ్యవసాయ అధికారులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసుందర సిద్ధి వినాయక ఆలయంలో రేపు కుంభాభిషేక వేడుకలు

**- వేడుకల్లో పాల్గొనున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

**సత్యవేడు, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ప్రాంగణంలో వెలసిన శ్రీసుందర సిద్ధివి



నాయక ఆలయంలో ఏప్రిల్ 10వ తేదీన( రేపు) గురువారం కుంభాభిషేక వేడుకలు నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆసుపత్రికి వచ్చి చికిత్స తీసుకుంటున్న రోగులు త్వరగా కోలుకొని ఆరోగ్యంతో ఇంటికి వెళ్లేందుకు వినాయక స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తారు.ఈ నేపథ్యంలో దశాబ్దక క్రితమే ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శ్రీసుందర సిద్ధివినాయక ఆలయాన్ని నిర్మించడం జరిగింది.అయితే ప్రస్తుతం వినాయక ఆలయాన్ని ఆధునికరించారు.ఇందులో భాగంగా దాతల ఆర్థిక సహకారంతో ఆలయానికి నూతనంగా గోపురం,స్వామి వారికి వెండి కవచం,కలశాన్ని నిర్మించారు.సిద్ధి వినాయక ఆలయాన్ని నిర్మించి 14 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల మధ్య వేదపండితుల మంత్రోచ్చారణాలతో కుంభాభిషేకం జరగనుంది. స్థానిక ఎమ్మెల్యే,ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ చైర్మన్ కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా కుంభాభిషేక మహోత్సవం నిర్వహిస్తున్నట్టు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గర్భవతులు రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** గర్భవతులు రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ దినేష్ కుమార్ నాయక్, డాక్టర్ వినయ్ లు తెలిపారు. బుధవారం రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు గుండె, బీపీ, షుగర్ ఉదర, రక్త పరీక్షలను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్రలను ప్రతిరోజు వేసుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి మాట్లాడుతూ గర్భవతులు ప్రతిరోజు తాజా ఆకుకూరలు, కూరగాయలు పండ్లు, కోడిగుడ్లను తీసుకోవాలని కోరారు. పౌష్టికాహారమైన ఎండు ఖర్జూరాలు, ద్రాక్ష, బాదంపాలు తీసుకోవాలన్నారు. ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా మంచి నీళ్లను, పండ్ల రసాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. నూనె, మసాలా కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిది కాదని అన్నారు. ఎండలకు నూలు వస్త్రాలు ధరించాలని తెలిపారు. గర్భవతులు ఎండల్లో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4గంటల మధ్య ప్రయాణాలు చేయరాదని అన్నారు. ఒకవేళ తప్పనిసరిగా ప్రయాణించాల్సి వస్తే ఓఆర్ఎస్ ద్రావణాలను వాడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు అందరూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు చేసుకోవడం తల్లి, బిడ్డకు సురక్షితమని అన్నారు. అలాగే గర్భవతులు శిశువు పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని కోరారు. పుట్టిన బిడ్డకు జీరో డోస్ పోలియో చుక్కలు, ఇంజక్షన్, హెపటైటిస్ బి, ఇంజక్షన్ బీసీజీ వేయించాలన్నారు. గర్భవతులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే సంపూర్ణ పోషణను తప్పక తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ కాంతమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభాకర్ రెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం

**పలమనేరు, మేజర్ న్యూస్:** రిక్రియేషన్ క్లబ్‌లో మెంబర్‌గా ఉన్న కే.ప్రభాకర్ రెడ్డి మృతి చెందడం జరిగింది. అది తెలుసుకొని వారి కుటుంబానికి క్లబ్ ప్రెసిడెంట్ ప్రభ, కార్యదర్శి రామచంద్రారెడ్డి, సభ్యులైన ఏరు గుత్తి బాలాజీ, లక్కనపల్లి శ్రీనివాసులు రెడ్డి, టి.కే షణ్ముగం, మూర్తి, గోపాల్, వారి కుటుంబ సభ్యులైన వారికి 10,వేలు రూపాయలు అందించడం జరిగింది. క్లబ్ లో మెంబర్ గా ఉన్నవారు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి ఇలా ఆనవాయితీగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కే. ప్రభాకర్ రెడ్డి మృతికి క్లబ్ తరఫున నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వడం జరిగిందన్నారు.

## వైసిపి నాయకుడు లక్ష్మయ్య మృతదేహానికి నివాళులర్పించిన ఎంపీపీ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ మేజర్ పంచాయతీ పెద్ద హరిజనవాడ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి వైసీపీ వార్డు సభ్యులు దొరబాబు తండ్రి లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. లక్ష్మయ్య మృతదేహానికి ఎంపీపీ లతా బాలాజీ, మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, రాష్ట్ర ఉప



ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి,మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ఎన్నికల్లో పార్టీ విజయానికి అనలేని కృషి చేశారని ఇతని సేవలు మరో లేవని ఇతని మృతి పట్ల పార్టీకి తీరంలోని తెలిపారు, అనంతరం వారి కుటుంబానికి పరామర్శించి కుటుంబం అన్ని విధాల ఆదుకుంటామని వారు తెలిపారు.

## చలి వేంద్రాలు ఏర్పాటు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం పురపాలక సంఘం కమిషనర్ గిరి కుమార్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం పురపాలక సంఘం పరిధిలో నాలుగు చోట్ల చలి గేంద్రాలను ఏర్పాటు చేశారు, ఈ చలివేంద్రాలను శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ..చలివేంద్రంలో ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పరిధిలో పురపాలక సంఘం అధికారులు నాలుగు ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారని, నేడు వాటిని ప్రారంభించి ,ప్రజలకు మినరల్ వాటర్ తో కూడిన మంచినీటిని చలివేంద్రాల వద్ద ప్రజలకు అందజేసే విధంగా పురపాలక సంఘం అధికారులు కార్యచరణ చేపట్టారని, వేసవికాలం పోయేవరకు చలివేంద్రాలలో ప్రజలకు అందుబాటులో నీరు ఉండేలా కార్యాచరణ చేపట్టాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ గిరి కుమార్. తెలుగుదేశం పార్టీ నాయకులు. మున్సిపాలిటీ అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

## కట్ట పుట్టాలమ్మ ఆలయాన్ని దర్శించుకున్న ముదిరాజ్ సంఘం నాయకులు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట కట్ట పుట్టాలమ్మ ఆలయాన్ని దర్శించుకున్న రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు. వీరికి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కురకాల్వ వాసు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శన అనంతరం వీరికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మకర్త




వాసు పిలుపుమేరకు అమ్మవారిని దర్శించుకున్నామని తెలిపారు. మహిమగల అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం అమ్మవారి సేవలో పాల్గొంటామని తెలిపారు.ప్రభుత్వం ముదిరాజ్ లకు న్యాయం చేయాలని కోరారు.రాష్ట్రంలో 20 లక్షల మంది ముదిరాజులు ఉన్నామని అధికారంలోకి వచ్చిన నాయకులు ముదిరాజులకు కనీసం ఒక ఎమ్మెల్సీ కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు.

## ఘనంగా ఎన్ఎస్యూఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** బుధవారం ఎన్ఎస్యుఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి జెన్నే మల్లికార్జున ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రకాశం భవన్ ముందు జెండా ఎగురవేసి,కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాలగురువం బాబు, ఓబీసీ నేషనల్ కోఆర్డినేటర్ మురళి,చంద్రగిరి ఇన్చార్జి లోకేష్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఖలీల్,శంకర్ పాల్గొన్నారు.ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు బాలగురువం బాబు మాట్లాడుతూ..ఎన్ఎస్యూఐ 54 సంవత్సరాలుగా ఎన్నో రాజీ లేని పోరాటలు చేసి విద్యార్థులకు స్కాలర్ షిప్పులు,ఫీజు రియంబర్స్ మెంట్, మెరుగైన మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిందని కొనియాడారు.ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి జెన్నే మల్లికార్జున,ఎన్ఎస్ యూఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ మాట్లాడుతూ 1971 ఏప్రిల్ 9వ తేదీన మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎన్ఎస్యుఐ విద్యార్థి సంఘాన్ని స్థాపించడం జరిగిందన్నారు.విద్యారంగంలో సామాజిక న్యాయం కోసం,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎన్ఎస్యుఐ ఎన్నో పోరాటాలు చేసిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్,జిల్లా కార్యదర్శి కేదార్,ఎస్వి యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదులో అందరి కృషి ఉంది : ఎమ్మెల్యే గురజాల, ఎంపీ దగ్గుమళ్ల

**- కార్యకర్తే అధినేత" కార్యక్రమంలో ప్రసాద రావు**
**- కార్యకర్తలకు సభ్యత నమోదు గుర్తింపు కార్డులు పంపిణీ**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీలో నాయకులు కూడా కార్యకర్తలే అందరూ కార్యకర్తలతో సమానమేనని,ఎమ్మెల్యేలైనా పార్టీ అధిష్టానానికి సమాధానాలు చెప్పాల్సి ఉందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. బుధవారం సాయంత్రం చిత్తూరు నియోజకవర్గంకు సంబంధించి "కార్యకర్తే అధినేత" కార్యక్రమాన్ని చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయం ప్రజాదర్బార్ లో నిర్వహించారు. కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే అభివృద్ధి పనులు అనుకున్న స్థాయిలో చేయించినట్లు



చెప్పారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందరూ కలిసికట్టుగా కృషి చేశారని, అందరి కృషి వల్లే రికార్డు స్థాయిలో 65వేలపైగా సభ్యత్వాలు చేయించడం జరిగిందన్నారు. తదుపరి ఏడాది లక్షకు పైగా సభ్యత్వ నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కుటుంబ సాధికార సభ్యుల ఎంపిక ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన కొద్ది నెలల్లోనే అధిక మొత్తంలో నిధులను అభివృద్ధి పనులకు వెచ్చించడం జరిగిందన్నారు. సిమెంట్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కోసం ఉపాధి హామీ పథకం, ఇతర మార్గాల్లో నిధులను ఖర్చు చేయడం జరిగిందన్నారు. పార్టీలో కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఉంటుందని, అందర్నీ సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తామన్నారు. సభ్యత్వ నమోదులో పాల్పంచుకున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు కార్డులను ఎమ్మెల్యే, ఎంపీ లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, ఎఎస్ మనోహర్, చంద్ర ప్రకాష్, సురేంద్ర కుమార్, బూత్ కమిటీ, యూనిట్ కమిటీ, డివిజన్ కమిటీల ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులు, మండల, గ్రామ కమిటీ అధ్యక్షులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగ్గుమన్న గ్యాస్ ధరలు తగ్గించాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో టమోటామార్కెట్ గేటు ముందర బుధవారం మధ్యాహ్నం 12 గంటలకి గ్యాస్‌పై నిరసన తెలిపారు.సిపిఎం పట్టణ కార్యదర్శి గిరి ధర్ గుప్తా మాట్లాడుతూ... గ్యాస్ ధర 50 రూపాయలు పెంచినందుకు వారు తీవ్రంగా ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వము పెంచుకుంటూ పోతుంటే సామాన్య ప్రజల జీవన విధానానికి మరో ఎదురు దెబ్బ పడింది. గృహ అవసరాలకు వినియోగించే వంటగ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా రూ.50 మేర పెంచింది. ఈ పెరిగిన ధరలు మంగళవారం నుంచే దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ఈ నిర్ణయం ఏపీ రాష్ట్రంలోని సామాన్య వినియోగదారులపై పడింది. ఏపీలో గ్యాస్ వినియోగం గణ నీయంగా ఉంది. అంచనాల ప్రకారంరాష్ట్రంలోని విని యోగదారులు ప్రతి నెలా దాదాపు కోటి వరకు వంటగ్యాస్ సిలిండర్లను కొనుగోలు చేస్తున్నారు. ఈ ధరల పెరుగుదల నేరుగా వారిపై నెలకు అదనంగా రూ.50 కోట్ల భారాన్ని మోపనుంది. ఇది ఇప్పటికే అధిక ధరలతో సతమత మవుతున్న సామాన్య ప్రజలకు మరింత భారంగా మారనుంది. మరోవైపు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉజ్వల పథకం ఈ ధరల పెరుగుదల కారణంగా అదనపు ఆర్థిక భారాన్ని ఎదుర్కోనుంది. ఈ పథకం కింద రాష్ట్రంలో దాదాపు 32.90 లక్షల మంది లబ్ధిదారులకు ప్రభుత్వం కేవలం రూ. 500కే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తోంది. కేంద్రం ధరలు పెంచినప్ప టికీఈ లబ్ధిదారులకు అదే ధరకు సిలిండర్‌ను సరఫరా చేస్తామని రాష్ట్ర




ప్రభుత్వం ఇప్పటికే హామీ ఇచ్చింది. దీని ప్రకారం, పెరిగిన ఒక్కో సిలిండర్‌పై రూ.50 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం రాయితీ రూపంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనుంది. ఈ చర్యతో ఉజ్వల పథకం లబ్ధిదారులపై ప్రస్తుత ధరల పెరుగుదల ప్రభావం ఉండదు. అయితేదీని కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా అదనంగా రూ21.45 కోట్లను భరించాల్సి ఉంటుంది.ఇతర వినియోగదారుల పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. ఉజ్వల పథకం పరిధిలోకి రాని దాదాపు 33.82 లక్షల మంది విని యోగదారులు ఈ ధరల పెరుగుదల కారణంగా తీవ్రంగా నష్టపోనున్నారు.వీరికి ఎలాంటి రాయితీ లేనందునవారు. కొను గోలు చేసే ప్రతి సిలిండర్‌పై అదనంగా రూ.50 చెల్లించాల్సి ఉంటుంది. ఇది వారి నెలవారీ ఖర్చులపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ఈ కార్యక్రమంలో రాజా, జయంతి, శ్రీరామయ్య, సుధాకర్,ప్రతాప్, ధనమ్మ,రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయం వార్షిక కార్యచరణ ప్రణాళికపై మండల స్థాయి సమన్వయ సమావేశం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అధికారి కార్యాలయం పూతల పట్టు నందు వ్యవసాయ శాఖ వెలుగు సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళిక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులు రాష్ట్రస్థాయి రైతు సాధాకర సంస్థ చంద్రశేఖర్ సార్ గారు మరియు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు ఈ వార్షిక ప్రణాళికను విశ్లేషించి చెప్పడం జరిగింది. మండల వ్యవసాయం అధికారి ఏ ఓ వెలుగు ఏపిఎం సింగన్న తన యొక్క వార్షిక ప్రణాళికను రైతులకు తెలియజేయడం జరిగింది.ప్రకృతి వ్యవసాయం మీద ఈ సమావేశానికి హాజరైన ఆర్ ఎస్ కె రైతు సేవా కేంద్రం సిబ్బంది వెలుగు సిబ్బంది సీసీలు, ఎంఎస్ఓబిలు సంఘమిత్రలు రైతులు మొదలైన వారికి అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా మండల వ్యవసాయ ఎం ఏఓ మాట్లాడుతూ రైతుల ఎక్కువగా రసాయని ఎరువులు వాడడం ద్వారా కూరగాయలు, భూమి కలుషితం అవడం వలన ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయిలో పాల్గొని అవార్డులు సాధించిన రెడ్ క్రాస్ విద్యార్థులను రాష్ట్ర రెడ్‌క్రాస్ బృందాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభా కనపరిచి అవార్డులు తీసుకొచ్చి జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆ బృందాన్ని అభినందించారు. మార్చి 24 నుండి 28 వరకు ఒడిస్సా రెడ్ క్రాస్ సొసైటీ భుబనేశ్వర్ నందు నిర్వహించిన "అంతర్రాష్ట్ర జూనియర్ రెడ్ క్రాస్ విద్య శిక్షణ క్యాంపు" నకు ఏపీ రెడ్‌క్రాస్ 4 జిల్లాల నుండి 19 మంది జేఆర్సి విద్యార్థులు విజయం కాలేజ్ చౌదరి రాజమండ్రి విజయకుమారి కాగా స్టేట్ కౌన్సిలర్‌గా చిత్తూరు రెడ్ క్రాస్ నుండి చిరంజీవి తోపాటుగా అంతర్రాష్ట్ర క్యాంపులో 7 రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. అంతరాష్ట్ర క్యాంపులో ఉత్తమ ప్రతిభ కనబరిచి "ఏపీ జూనియర్ రెడ్ క్రాస్ బృందం" ఉత్తమ కౌన్సిలర్ ఉత్తమ రాష్ట్ర బృందంకు ఒడిషా రెడ్ క్రాస్ జనరల్ సెక్రెటరీ విశ్రాంత ఐఏఎస్ గణేష్‌చంద్ర పాత్రద్వారా అవార్డులు అందుకున్నారు. కార్యక్ర మంలో డిఆర్ఓ.మోహన్ కుమార్, రెడ్‌క్రాస్ చైర్మన్ రమేష్‌బాబు, కోశాధికారి డా.తేజోమూర్తి, సభ్యులు అరుణకుమారి, జిల్లా కార్య దర్శి ఆర్ సహదేవ నాయుడు, పరిపాలన అధికారి గోపి, జిల్లా కోఆర్డినేటర్ చిరంజీవి, చౌదరి, జూనియర్ రెడ్‌క్రాస్ విద్యార్థులు పాల్గొన్నారు.



## తిరుపతి కాట్పాడి డబ్లింగ్ లైన్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం

**- బిజెపి సీనియర్ నాయకులు చిట్టి బాబు కొల్లా**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** తిరుపతి కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ నిర్మాణపు పనులకు కేంద్ర క్యాబినెట్ బుధవారం రూ.1332 కోట్లతో ఆమోదం తెలపడం పట్ల బిజెపి సీనియర్ నాయకులు చిట్టి బాబు కొల్లా హర్షం వ్యక్తం చేశారు. 104 కిలోమీటర్ల దూరంతో ఉన్న ఈ ప్రాజెక్టు తిరుపతి,పాకాల,చిత్తూరు, కాట్పాడి వరకు సింగల్ లైన్ మార్గాన్ని డబుల్ లైన్ మార్గంగా మారనుందని,ఈ ప్రాజెక్టు పూర్తయితే శ్రీకాళహస్తి శివ క్షేత్రం నుండి వేలూరు వైద్యశాల వరకు ప్రజలకు మెరుగైన ప్రయాణాన్ని చేకూరుస్తుందని,ఇదే కాకుండా చెన్నై వ్యాపార అవకాశాలను మెరుగుపరుస్తుందని,చిత్తూరు నుండి బెల్లం, గ్రానైట్, మామిడి పండ్ల వ్యాపారాన్ని మెరుగుపరిచి రైతులకు ఇతోదికంగా సహాయపడుతుందని, ఈ సందర్భంగా వారు ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కి చిట్టి బాబు కొల్లా చిత్తూరు జిల్లా ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## పరశరామేశ్వర స్వామి సేవలో కాకినాడ ఎమ్మెల్యే



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం గుడి మల్లంలో వెలసిన అతి ప్రాచీన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భారతదేశ మొట్టమొదటి శివాలయంమైన శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానంనకు కాకినాడ ఎమ్మెల్యే వి. వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా విచ్చేశారు. వారిని ఆలయ మర్యాదలతో ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఆలయ కార్య. నిర్వహణాధికారి రామచంద్ర రెడ్డి స్వాగతం పలికి స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు, అనంతరం వేద పండితులు చేత ఆశీర్వచనం చేయించి స్వామి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఆలయ ఈవో రామచంద్ర రెడ్డి, ఆలయ పురోహితులు. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 33వ డివిజన్‌లో ఇంటి పట్టాలిప్పించండి

**- మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పుష్పావతి వినతి**



**తిరుపతి ప్రెస్ క్లబ్ (మేజర్ న్యూస్):** ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 33 వ డివిజన్ లోని ఇళ్ల స్థలాలకు వెంటనే పట్టాలు ఇప్పించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, 33 వ డివిజన్ ఇంచార్జ్ వి పుష్పా వతి యాదవ్ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మకు వినతిపత్రం సమర్పించారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే, తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ నేతృత్వంలో ఆమె ఇంటి వద్ద ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌లో తిరుపతి నియోజకవర్గానికి చెందిన పలువురు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుష్పావతి యాదవ్ 33వ డివిజన్లో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న నిరుపేదలు, కార్మికులు ఇళ్లు నిర్మించుకున్నారు కానీ, వాటికి గతంలో వైసిపి ప్రభుత్వం గానీ పట్టించుకుని ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ చొరవ తీసుకొని 33వ డివిజన్లోని వారందరికీ ఇళ్ల పట్టాలు ఇప్పిస్తారని ఆశిస్తున్నానని పుష్పావతి యాదవ్ చెప్పారు.





## తిరుపతిలో ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం

**- పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర స్థాయిలోని ఎక్సైజ్ అధికారులతో సమీక్ష సమావేశం కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ తో కలిసి ముందుకు వెళ్ళాల్సిన విధానంపై బుధవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో విస్తృత సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014-19 మధ్య ప్రజలకు ఇబ్బంది లేని విధంగా టీడీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ పాలసీ తీసుకొచ్చి అమలు చేశామని 2019- 24 మధ్య కాలంలో ఐదేళ్లు ఎక్సైజ్ వ్యవస్థను నాశనం చేశారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి.. మద్యం వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారు. గత వైయస్సార్ ప్రభుత్వం కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్చిన్నం చేశారని రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. ఎన్ ఫోర్సు మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపారని మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, తమ సొంత బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దారని గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగింది.సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగగా మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయాం. నాసిరకం సొంత బ్రాండ్ల కారణంగా లక్షల మంది అనారోగ్యం బారిన పడగా, పలువురు కిడ్నీ, లివర్ సమస్యల బారిన పడ్డారు. -కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ద్వారా నాసిరకం బ్రాండ్లకు స్వస్తి పలకడం జరిగిందని 6 రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని అధ్యయనం చేసి నూతన పాలసీకి శ్రీకారం చుట్టాం మని అత్యంత పారదర్శకంగా డిప్ నిర్వహించి మద్యం షాపుల్ని కేటాయించామని తెలిపారు పారదర్శక లైసెన్స్ కేటాయింపు కారణంగా సుమారు 90వేల దరఖాస్తులు రాగా, రూ.1800 కోట్ల ఆదాయం వచ్చిందని పాత బ్రాండ్లను తిరిగి పునరుద్ధరించాం.

ప్రజలకు ఆరోగ్యం.. ప్రభుత్వానికి ఆదాయం కాపాడే విధంగా పాలసీని తీసుకొచ్చామని 350కి పైగా బ్రాండ్లు ఏపీలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాం మద్యం ధరలను కూడా పొరుగు రాష్ట్రాలతో సమానంగా చేయడం వలన అక్రమ రవాణా ఆగిందని గతంలో ఉన్న బెల్టు షాపులపై కూడా చర్యలు తీసుకోవడంతో దాదాపు నిర్మూలించాం.గత ఐదేళ్లు ఎక్సైజ్ శాఖను విచ్చిన్నం చేసి SEB ఏర్పాటుతో ఎన్ఫోర్స్మెంట్ కూడా సరిగా లేకుండా పోయిందని నవోదయం 2.0 ద్వారా సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చేలా చర్యలు తీసుకుంటున్నాం. మొన్నటి వరకు గంజాయి అక్రమ రవాణా కారణంగా యువత జీవితాలు చిత్తయ్యాయి. గంజాయి నిర్మూలన కోసం హెూమ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు చేసుకున్నాం. టూరిజం పెంపు కోసం 3స్టార్ హెూటల్ కి లైసెన్స్ ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నాం. గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారు. గత ఐదేళ్ల అక్రమాల గురించి ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారు. క్యాష్ అండ్ క్యారీ.. విధానంతో దాదాపు లక్ష కోట్ల లావాదేవీలు జరగడంపై సీఐడీ విచారణ జరుగుతోంది. కానీ కూటమి పాలనలో అన్ని షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ అందుబాటులో ఉంచి పారదర్శకతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.మరోవైపు ఆన్ లైన్ ఇండెంట్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో పారదర్శకతకు శ్రీకారం చుట్టాం.బెల్ట్ షాప్ ఉంటే... మద్యం సరఫరా చేసిన వాళ్లపై కఠినమైన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## మదర్ ల్యాండ్ నర్సింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్‌కి విద్యార్థి సంఘాల జేఏసీ వినతి పత్రం**



**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్:** తిరుపతి ఆటోనగర్ సమీపంలో ఉన్న మదర్ ల్యాండ్ నర్సింగ్ కాలేజీలో ఒకపక్క బిల్డింగ్ కట్టడం జరుగుతుంది,మరోపక్క విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు, ఆ బిల్డింగ్ కట్టడం జరుగుతున్న సమయంలో విద్యార్థులకి ఎలాంటి హాని జరిగిన అక్కడ పట్టించుకోని పరిస్థితి ఎందుకంటే గతంలో ఈ సంఘటన అనేది జరిగింది, అలాగే అక్కడ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థుల నుండి అధిక మోతాదులో ఫీజు వసూలు చేయడమే కాకుండా ఇంకా ఫీజులు కట్టాలని విద్యార్థినిలను వేధిస్తూ వాళ్ళకి హాల్ టికెట్లు ఇవ్వకుండా పరీక్షలు రాయినివ్వమని భయపెడుతున్నారు. కళాశాలలో అర్హతలేని ఉపాధ్యాయులచే విద్యను బోధిస్తున్నారు, సరైన ల్యాబ్ ఈక్యుమెంట్స్ లేకుండా క్లాస్ నిర్వహిస్తున్నారు, ఈ కళాశాల యాజమాన్యం ప్రభుత్వ అధికారులు కల్లుకప్పి ఈ యొక్క దుర్మార్గానికి పాల్పడుతున్నారా లేదా ప్రభుత్వ అధికారులే కళ్ళు మూసుకొని వీళ్ళ ఆటంకాలుకి అడ్డు తొలగిపోతున్నారా అర్థం కాని పరిస్థితి ,వెంటనే ఈ కళాశాలకు పరిమిషన్ రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాము .ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్, PDSU జిల్లా కార్యదర్శి లోకేష్, PDSU నాయకులు యువరాజ, BDVS వ్యవస్థాపకులు యుగేందర్, APVHS రాష్ట్ర కార్యదర్శి ,ముని, MVS వ్యవస్థాపకులు సుకుమార్ పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ : ప్రాజెక్టు డైరెక్టర్ వసంత బాయి





**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథ మిక విద్యను అభ్యసిస్తున్న చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత భాయి పేర్కొన్నారు. బుధవారం కానూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఫుడ్ పాయిజన్ తో ఆరుగురు చిన్నారులు అస్వస్థతకు లోనైన విషయం పట్ల ఆమె ప్రత్యేక పరిశీలన చేపట్టారు. చిన్నారులకు మంచి పౌష్టిక ఆహారం అందించాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పు అని హెచ్చరించారు. ఫుడ్ పాయిజన్ వల్ల చిన్నారులకు ప్రమాదం జరగకపోయినప్పటికీ ముందస్తు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రం అద్దె భవనం లో నిర్వహించడం పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం, పిల్లలకు అందించే పౌష్టికాహారంలో అశ్రద్ధ వహించడంపై అంగన్వాడి వర్కర్ శ్రీదేవి, ఆయా రంగమ్మ లకు మెమోలు ఇచ్చారు. కార్యక్రమంలో సిడిపిఓ ఉమామహేశ్వరి, సూపర్వైజర్ సాయి లక్ష్మి చిన్నారుల తల్లిదండ్రులు ఉన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు వెండి తట్టలు విరాళం

**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు వీఐపీలకు హారతులు ఇవ్వడానికి పూర్ణ కుంభం దగ్గర స్వాగతం పలకడానికి వెండి తట్టలను చెన్నై ఎయిర్పోర్ట్ ఏజీఎం ధర్మ లింగం విరాళం ఇచ్చారు. వీటి విలువ రూ.25 వేలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేద పండితులు. అధికారులు పాల్గొన్నారు.



## మండల సర్వసభ్య సమావేశం




**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీఎం హేమేంద్ర కుమార్‌రెడ్డి అధ్యక్షతన, ఎంపీడీఓ వెంకటరత్నం నాయుడు ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, తహశీల్దార్, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈసమావేశంలో రెడ్డివారిపల్లి స్మశానం దగ్గర కరెంటు సమస్య చంద్రగిరి పంచాయితీలో ప్రభుత్వ స్థలాలు ఎక్కడెక్కడవున్నది తెలపాలని చంద్రగిరి సర్పంచ్ కోరారు. జాతీయ రహదారులందు వీధిదీపాలు వేయాలని అగరాల సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ శివరామ సుబ్బయ్య, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, ఎంపిటిసిలు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, మాధవరెడ్డి, సర్పంచ్ రూపా రామ్మూర్తి, అగరాల భాస్కర్ రెడ్డి,సూపర్ డెంట్ శేఖర్, తో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.